తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

Published From: Medchal-Malkajgiri | సంపుటి: 5 సంచిక: 82 పేజీలు : 08 | శుక్రవారం 13-3- 2026 వెల: 3 రూ/.

D NEWS

## హైదరాబాద్‌లో కల్తీ పెరుగు దందా

**- 2,500 కిలోలు స్వాధీనం**



**హైదరాబాద్** హైదరాబాద్ నగరంలో కల్తీ రాయుళ్ల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ఇప్పటికే కల్తీ నెయ్యి వార్తలు కలకలం రేపగా, తాజాగా అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ ఎత్తున కల్తీ పెరుగు నిల్వలను అధికారులు పట్టుకున్నారు. సుమారు 2,500 కిలోల కల్తీ పెరుగును స్వాధీనం చేసుకున్నారు. పాలలో కాస్టిక్ సోడాను వినియోగించి ఈ కల్తీ పెరుగును తయారు చేస్తున్నట్లు తనిఖీల్లో అధికారులు గుర్తించారు. అంబర్‌పేట పోలీసులు, ఖైరతాబాద్ టాస్క్‌ఫోర్స్, జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు

2లో..

## అభివృద్ధి పనులపై దృష్టి పెట్టండి

**- గెలిచే వరకే రాజకీయాలు..తరవాత అభివృద్ధి**

**- ప్రజాప్రతినిధులకు మంత్రి పొంగులేటి హితవు**




**ఖమ్మం,:** ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల వరకే రాజకీయాలని.. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రతి ఒక్కరూ ప్రజలకు మంచి చేసే ప్రజా ప్రతినిధులేనని పేర్కొన్నారు. మంచి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. గురువారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక శిక్షణా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

2లో..



# హైదరాబాద్‌లో హాలీవుడ్

**- నెట్‌ఫ్లిక్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్**

**- చిన్నప్పటి నుంచి నాకు సినిమాలంటే చాలా ఇష్టం**

**- హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ రావడం అంటే హాలీవుడ్ ఇక్కడికి వచ్చినట్టే**

**- నెట్‌ఫ్లిక్స్‌కు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని హామీ**

**హైదరాబాద్** విశ్వ నగరంగా మారుతున్న హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి సంస్థలు క్యూ కడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో ఉన్న మౌలిక సదుపాయాలు, ప్రభుత్వాల ప్రోత్సాహకాలు, అనువైన పరిస్థితులు, మానవ వనరులు సహా ఎన్నో సౌకర్యాలు ఉన్నాయి. దీంతో ఎన్నో గ్లోబల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ బ్రాంచ్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఇక తెలంగాణ ప్రభుత్వం కూడా విదేశీ వేదికలపై హైదరాబాద్ నగరానికి ఉన్న అవకాశాలను వివరిస్తూ ఆయా కంపెనీలను ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ వచ్చింది. ఈ సందర్భంగా నెట్‌ఫ్లిక్స్ సంస్థను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ ఆఫీస్ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుపుకుంది. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి, నెట్‌ఫ్లిక్స్ సంస్థకు హైదరాబాద్ నగరం అన్ని రకాల అవకాశాలను

2లో..




## లారీ ఎక్కి వెళ్లి కృష్ణ సినిమాలు చూసేవాడిని

**- అల్లు సినిమాస్ ప్రారంభోత్సవం సందర్భంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్య**



**హైదరాబాద్** కోకాపేట్ లో అల్లు సినిమాస్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఆ తర్వాత స్క్రీన్లను పరిశీలించారు. అంతకుముందు అల్లు రామలింగయ్య విగ్రహానికి సీఎం నివాళులు అర్పించారు. ఈ ప్రారంభోత్సవంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, టీఎఫ్ డీసీ చైర్మన్ దిల్ రాజు సహా పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. అల్లు అర్జున్ అల్లు సినిమాస్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. "దేశంలో సినిమాకు గొప్ప పేరు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అల్లు కుటుంబాన్ని అభినందిస్తున్నా.

2లో..

## గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు ఆపాల్సిందే

**- ఐక్యరాజ్యసమితిలో తీర్మానం**



**న్యూఢిల్లీ** పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధాన్ని కాస్తయినా ఆపేందుకు అంతర్జాతీయ సమాజం గట్టి చర్యలు చేపట్టింది. గల్ఫ్ దేశాలపై ఇరాన్ జరుపుతున్న దాడులను తక్షణమే నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ప్రవేశ పెట్టిన తీర్మానం


2లో..

# మారనున్న హైదరాబాద్ రూపురేఖలు


**- 556 కి.మీ.ల మేర మెట్రో విస్తరణ - మూసీ నదిపై 29 బ్రిడ్జిలు - రూ.4 లక్షల కోట్ల ప్రణాళిక**

**హైదరాబాద్** ప్రపంచంలోనే హైదరాబాద్ ఒక మహా నగరంగా అవతరిస్తోంది. గత 10 ఏళ్లలో హైదరాబాద్ రూపురేఖలే మారిపోయాయి. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు శరవేగంగా విస్తరించిన హైదరాబాద్ మహా నగరం మరింతగా వ్యాపిస్తోంది. ఈ నేపథ్యంలోనే దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా ప్రపంచ దేశాల నుంచి కూడా ప్రజలు ఇక్కడికి వచ్చి ఉద్యోగం, ఉపాధి, విద్య వంటి అవసరాల కోసం జీవిస్తున్నారు. ఈ క్రమంలోనే భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా ప్రభుత్వాలు హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాలను కూడా అదే వేగంతో కల్పిస్తున్నాయి. అయినప్పటికీ నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ఈ నేపథ్యంలోనే రానున్న రోజుల్లో మరింత మంది ప్రజలు, వాహనాలు పెరిగిపోతాయనే అంచనాలతో ట్రాఫిక్ రద్దీని నిర్వహించేందుకు మౌలిక వసతులను సర్కార్ కల్పిస్తోంది.
ఈ నేపథ్యంలోనే 2050 నాటికి హైదరాబాద్ మహా

2లో..



## మరోసారి తెరపైకి ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు



**హైదరాబాద్** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల ఊరట లభించిందనుకున్న మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మళ్లీ చట్టపరమైన చిక్కులు మొదలయ్యాయి. ఈ కేసులో కవిత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా సహా 23 మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన అప్పీల్‌పై ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాసేపటి క్రితం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 14లో ఉన్న కవిత నివాసానికి చేరుకున్న సీబీఐ అధికారులు ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన తాజా నోటీసులను అందజేశారు. ఆ సమయంలో కవిత ఇంట్లో అందుబాటులో లేకపోవడంతో నోటీసులను ఆమె భర్త అనిల్ కుమార్‌కు అందజేసి, ఆమె ఎక్కడ ఉన్నారనే వివరాలను ఆరా తీశారు. దీంతో ఈ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. ఢిల్లీ లిక్కర్ పాలసీలో అవకతవకలు జరిగాయని, 'సౌత్ గ్రూప్' తరఫున కవిత కీలక పాత్ర పోషించారనే ఆరోపణలతో దర్యాప్తు సంస్థలు విచారణ జరిపాయి.

2లో..

## క్రికెట్ స్కాం.. ఫరూక్ అబ్దుల్లాపై నాన్ బెయిలబుల్ వారెంట్

**- క్రికెట్ నిధుల దుర్వినియోగంపై సీబీఐ గతంలోనే ఛార్జిషీట్ దాఖలు**



**శ్రీనగర్** జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లాకు శ్రీనగర్ కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జమ్మూకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ (జేకేసీఏ) నిధుల దుర్వినియోగం కేసులో ఆయనపై గురువారం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. ఈ కేసు విచారణలో భాగంగా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఫరూక్ అబ్దుల్లా దాఖలు చేసిన పిటిషన్‌ను శ్రీనగర్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు తిరస్కరించింది. తక్షణమే ఆయనపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

2లో..

## ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ

**- విచారణ అవసరం లేదన్న సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో సుప్రీంకోర్టు విచారణ ముగిసినట్లు ప్రకటించింది. ఈ వ్యవహారంలో అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని తేల్చి చెప్పింది. ఈ కేసులో స్పీకర్ తరఫున లాయర్ చేసిన వాదనలతో సుప్రీంకోర్టు సంతృప్తి చెందింది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై బీఆర్ఎస్ పార్టీ స్పీకర్, సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ ఫిరాయింపుల పిటిషన్లపై విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని స్పీకర్?కు సుప్రీంకోర్టు గడువు విధించడంతో ఇటీవలె స్పీకర్ తన తుది నిర్ణయాన్ని

2లో..



## భారత సార్వభౌమత్వాన్ని అమెరికాకు లొంగిపోయేలా చేశారు

**- లోక్‌సభలో రాహుల్ గాంధీ విమర్శలు**

**న్యూఢిల్లీ** లోక్‌సభలో అనుబంధ పద్దులపై జరిగిన చర్చ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ప్రసంగం మరోసారి వివాదాస్పదమయింది. ర్చ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారతదేశం ఎవరి వద్ద నుండి చమురు , గ్యాస్ కొనుగోలు చేయాలో నిర్ణయించే అధికారాన్ని అమెరికాకు ఎందుకు ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మనం ఏయే దేశాల నుండి చమురు సరఫరా పొందాలనేది మనం

2లో..



## అసెంబ్లీలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు ప్రస్తావిస్తా

**ప్రభుత్వ తీరును ఎండగడతామన్న హరీష్ రావు**



**హైదరాబాద్:** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయలు, రిటైర్డ్ ఉద్యోగుల పై ముఖ్యమంత్రి కర్కశంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్‌రావు ఆరోపించారు. ఉద్యోగులకు రావలసిన హక్కులను వేడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం హరీష్ రావును

2లో..

తెలుగు దినపత్రిక https://aksharagalam.com అక్షరగళం ప్రతి అక్షరం ప్రజల కోసం



## అభివృద్ధి పనులపై దృష్టి పెట్టండి

తమ ప్రభుత్వం 6 తేదీ నుంచి 99 రోజుల పాటు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక రూపొందించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సర్పంచ్‌గా ఆ వ్యక్తి ఉంటే గ్రామం అభివృద్ధి జరిగిందని చెప్పుకునేలా పని చేయాలని దిశానిర్దేశర చేశారు. అధికారులు కలెక్టర్, పోలీస్ కమిషనర్లు వారు ఉన్నప్పుడు మంచి పనులు జరిగాయని ప్రజలు చెప్పుకోవాలన్నారు. ఓట్లు వేసిన ప్రజలకు మంచి చేయాల్సిన బాధ్యత, ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసే బాధ్యత మనపై ఉందని చెప్పుకొచ్చారు. గ్రామ పంచాయతీ వ్యవస్థ వచ్చిన తర్వాత ఇంత పెద్ద మొత్తంలో నిధులు వచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. మార్చి 31వ తేదీ లోపు అభివృద్ధి పనుల కోసం నిధులు మళ్లీ వస్తాయని.. వచ్చిన నిధులను ప్రణాళికబద్ధంగా, ప్రజలకు ఉపయోగపడేలాగా వినియోగించాలని మార్గనిర్దేశర చేశారు. సర్పంచ్‌లకు మునుపే ట్రైనింగ్ ఇచ్చారని, వారి విధులు ఏంటి, మీరు ఎలా పని చేయాలనే విషయాలు ఇప్పటికే అర్థమై ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వేసవిలో తాగునీరు సమస్య లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు పని చేయాలని ఆదేశించారు. ఏ గ్రామ పంచాయతీకి అత్యధిక నిధులు వచ్చాయో ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య భాగస్వామ్యం అయ్యేలా పని చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దిశానిర్దేశర చేశారు.

## హైదరాబాద్‌లో హాలీవుడ్

కల్పిస్తుందని తెలిపారు. అదే సమయంలో తమ ప్రభుత్వం కూడా అన్ని రకాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో నెట్‌ఫ్లిక్స్ సంస్థ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ మన నగరానికి వచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తమ దృష్టి హాలీవుడ్‌పైనే ఉందని తాను గతంలోనే చెప్పానని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి నెట్‌ఫ్లిక్స్ రాకతో తన కల నిజం కాబోతుందని ఆనందం వ్యక్తం చేశారు.తాను బాల్యంలో ఉన్నప్పటి నుంచే తనకు సినిమాలు అంటే ఎంతో ఇష్టమని తెలిపిన రేవంత్ రెడ్డి ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ కార్యాలయాన్ని తన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సినిమా రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని బాహుబలి, కల్కి, ఆర్ఆర్ఆర్, అరుంధతి వంటి సినిమాలను తీశారని పేర్కొన్నారు. మద్రాకు కేంద్రంగా ఉన్న సినిమా ఇండస్ట్రీని ఎన్టీఆర్, అక్కినేని నాగేశ్వర్ రావు.. హైదరాబాద్‌కు తీసుకువచ్చారని గుర్తు చేశారు. కాలంతో పాటు సినీ ఇండస్ట్రీలో ఎన్నో మార్పులు వచ్చాయని తెలిపారు.నెట్‌ఫ్లిక్స్ సంస్థ తమ వ్యాపారాన్ని విస్తరించేందుకు విశాలమైన ఆఫీస్ నిర్మించుకునేందుకు కావాల్సిన భూమిని కొత్తగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి తమ ప్రభుత్వం రెడీగా ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఫ్యూచర్ సిటీకి నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను తీసుకురావాలని కోరుతున్నట్లు చెప్పారు. ప్రపంచంలో ఉన్న 500 పెద్ద కంపెనీలను తెలంగాణకు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో పెట్టుబడి పెడితే పూర్తి రక్షణ ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు.

## మారనున్న హైదరాబాద్ రూపురేఖలు

నగరాన్ని ఏ విధంగా మార్చాలి అనే దానిపై హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ( హెచ్ఎండీఏ ) సమగ్ర రవాణా వ్యవస్థపై కీలక ప్రణాళికను రెడీ చేసింది. 2050 నాటికి హైదరాబాద్ నగరంలో మెట్రో నెట్‌వర్క్‌ను ఏకంగా 556.6 కిలోమీటర్ల మేర విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం దాదాపు 70 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించి ఉండగా రెండో విడతలో భాగంగా మరో 150 కిలోమీటర్ల వరకు విస్తరించేందుకు అనుమతులు లభించాయి.ఇక మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ (ఎంఎంటీఎస్) నెట్‌వర్క్‌ను 336.4 కిలోమీటర్ల వరకు పెంచాలని హెచ్ఎండీఏ చర్యలు చేపట్టింది. ఇక హైదరాబాద్ నగరంలో రోడ్ల నెట్‌వర్క్‌ను 19,352 కిలోమీటర్లకు విస్తరించాలని భావిస్తోంది. అదే సమయంలో నగరంలో కొత్తగా 120 ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు, స్కైవాక్‌ల నిర్మాణానికి హెచ్ఎండీఏ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇవే కాకుండా 34 రైల్వే ఓవర్ బ్రిడ్జిలు (ఆర్‌వోబీలు), 16 రైల్ అండర్ బ్రిడ్జిలు (ఆర్‌యూబీలు), 8 ఎలివేటెడ్ రోడ్లను నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారు చేసినట్లు హెచ్ఎండీఏ అధికారులు వెల్లడించారు. అదే సమయంలో హైదరాబాద్ నగరం మధ్య నుంచి వెళ్తున్న మూసీ నదిపై 29 బ్రిడ్జిలను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. 2050 నాటికి ప్రత్యేక బస్ లైన్ల కోసం 48 కిలోమీటర్ల మేర రోడ్ కారిడార్లను గుర్తించినట్లు తెలిపారు. 7 అంతర్రాష్ట్ర బస్సు, ట్రక్ టెర్మినల్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అయితే 2050 హైదరాబాద్ నగర సమగ్ర రవాణా వ్యవస్థ ప్రణాళిక కోసం రూ.4 లక్షల కోట్లు అవసరం అవుతాయని హెచ్ఎండీఏ అంచనాలు వేస్తోంది.

## గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు ఆపాల్సిందే

భారీ మెజారిటీతో ఆమోదం పొందింది. ఈ తీర్మానానికి భారతదేశం కో-స్పాన్సర్‌గా నిలిచి తన వ్యూహాత్మక మద్దతును ప్రకటించడం గమనార్హం కాగా.. ఇరాన్‌కు మిత్ర దేశాలు అయిన చైనా, రష్యా వంటి దేశాలు కనీసం దీనికి అడ్డు చెప్పలేకపోయాయి. ముఖ్యంగా ఈ ఓటింగ్‌లో పాల్గొనకుండా ఉండడమే కాకుండా ఖమేనీ మృతి గురించి చర్చ తీసుకురాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశాయి.బహ్రెయిన్ నేతృత్వంలో వచ్చిన ఈ తీర్మానానికి ప్రపంచ వ్యాప్తంగా 130 దేశాలు మద్దతు తెలిపాయి. అందులో భారత్ కూడా ఉండడం గమనార్హం. ఇరాన్ దాడులు అంతర్జాతీయ చట్టాలను తుంగలో తొక్కుతున్నాయని.. ఇది ప్రపంచ శాంతికి పెను ముప్పుగా మారిందని ఈ తీర్మానం చెప్పింది. ప్రధానంగా బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ, జోర్డాన్ వంటి దేశాలపై ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులను వెంటనే ఆపాలని ఐరాస స్పష్టం చేసింది. అంతేకాకుండా హార్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ నౌకల రాకపోకలను అడ్డుకోవడాన్ని, సముద్ర మార్గాల్లో అశాంతిని సృష్టించడాన్ని భద్రతా మండలి ఏక కంఠంతో ఖండించింది.భద్రతా మండలిలో మొత్తం 15 సభ్య దేశాలు ఉండగా.. 13 దేశాలు తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశాయి. ఇరాన్‌కు ఆప్త మిత్రులుగా పేరున్న రష్యా, చైనాలు మాత్రం దీనికి వ్యతిరేకంగా ఓటు వేయకుండా కేవలం ఓటింగ్‌కు దూరంగా ఉండిపోయాయి. అయితే ఈ తీర్మానంపై రష్యా, చైనా అసంతృప్తి వ్యక్తం చేశాయి. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన కుటుంబ సభ్యులు మరణించిన విషయాన్ని తీర్మానంలో ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించాయి. ఒక పక్షానికి అనుకూలంగా తీర్మానం ఉందని విమర్శిస్తూనే.. గల్ఫ్ దేశాల భద్రత దృష్ట్యా అవి తీర్మానాన్ని అడ్డుకోకపోవడం విశేషం. ప్రస్తుతం ఈ తీర్మానం ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఇరాన్ తన దాడులను ఆపి చర్చలకు వస్తుందా? లేక అంతర్జాతీయ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ యుద్ధాన్ని మరింత తీవ్రం చేస్తుందా? అన్నది ఉత్కంఠగా మారింది.

## మరోసారి తెరపైకి ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు

ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరి 27న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు సంచలన తీర్పునిచ్చింది. సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో సరైన ఆధారాలు లేవని పేర్కొంటూ కవితతో పాటు అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా సహా 23 మందిని ఈ కేసు నుండి విముక్తి కల్పిస్తూ క్లీన్‌చిట్ ఇచ్చింది. అయితే, ఈ తీర్పును సీబీఐ హైకోర్టులో సవాలు చేయడంతో కథ మళ్లీ మొదటికొచ్చింది. మార్చి 15, 2024న హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించి, సాయంత్రం వేళ ఆమెను అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించారు. తొలుత ఈడీ కస్టడీలో, ఆ తర్వాత సీబీఐ అరెస్ట్ చేయడంతో కవిత సుమారు ఐదున్నర నెలల పాటు తిహార్ జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు ఆమెకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుతో ఊపిరి పీల్చుకున్న కవితకు సీబీఐ హైకోర్టును ఆశ్రయించడం కొత్త తలనొప్పిగా మారింది. ఛార్జిషీట్‌లో పేర్కొన్న ఆధారాలను మరోసారి పరిశీలించాలని, కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని సీబీఐ పట్టుబడుతోంది.

## వైసీపీ నా ఒక్కడిది కాదు

**అమరావతి** విలువలు, విశ్వసనీయత ప్రాతిపదికన తెలుగు నేల రాజకీయ దశ-దిశను మార్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 ఏళ్లు పూర్తి చేసుకుని 16వ వసంతంలోకి అడుగుపెట్టింది. గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జనసంద్రాన్ని తలపించాయి. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. దివంగత సీఎం వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం కేవలం ఒక రాజకీయ నాయకుడి మాటలా కాకుండా, ఒక సైన్యాధిపతి తన సైన్యంలో పోరాట పటిమను రగిలించినట్లుగా సాగింది."నల్లకాలువలో ప్రజలకు ఇచ్చిన ఆ ఒక్క మాట నా కుటుంబ పరిస్థితులనే కాదు, రాష్ట్ర చరిత్రనే మార్చేసింది" అని జగన్ తన ప్రసంగాన్ని ప్రారంభించి కార్యకర్తలలో ఉద్వేగాన్ని నింపారు. నాడు పార్టీ స్థాపించినప్పుడు అధికార బలంతో కాంగ్రెస్, కుతంత్రాలతో తెలుగుదేశం పార్టీలు కలిసి ఎన్ని ఇబ్బందులు పెట్టినా, జైలుకు పంపినా తను ఏనాడూ వెనక్కి తగ్గలేదని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పుడు జగన్ అనేవాడు ఒక్కడే అయినా, పైన ఉన్న దేవుడు, కింద ఉన్న తనను నమ్ముకున్న ప్రజలు తోడుగా ఉన్నారని, అందుకే ఆనాడు కేంద్ర అధికార సామ్రాజ్యాన్నే ఎదిరించి నిలబడగలిగానని ఆయన తన ధైర్యాన్ని చాటి చెప్పారు.

## భారత సార్వభౌమత్వాన్ని అమెరికాకు లొంగిపోయేలా చేశారు

నిర్ణయించుకోగలమా లేదా అనే అంశం ఇప్పుడు తేలాల్సి ఉందన్నారు. భారతదేశం వంటి అగ్రదేశం, రష్యా నుండి చమురు కొనడానికి వేరే దేశం అధ్యక్షుడి అనుమతి కోసం వేచి చూడటం అత్యంత ఆశ్చర్యకరమైన విషయమన్నారు. ఈ చిక్కుముడి వెనుక ఉన్న రహస్యం తనకు తెలుసని.. ఈ మొత్తం వ్యవహారం వెనుక రాజీపడిన విషయం ఉందన్నారు. ప్రజలను ఆందోళన చెందవద్దని ప్రధాని చెబుతున్నారు కానీ, అసలు ప్రధానియే తీవ్ర భయాందోళనలో ఉన్నారు అని ఎద్దేవా చేశారు. అదానీ కేసు, అంతర్జాతీయంగా చర్చనీయాంశమైన ఎప్‌స్టీన్ ఫైల్స్ వంటి వ్యవహారాల వల్ల ప్రధాని సభలోకి రావడానికే భయపడుతున్నారని, అందుకే లోక్‌సభలో ఆయన కుర్చీ ఖాళీగా కనిపిస్తోందని విమర్శించారు.అనంతరం కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ వైపు వేలు చూపిస్తూ.. లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకు స్నేహితుడు అని పూరీ స్వయంగా చెప్పుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. హర్దీప్ పూరీ కుమార్తె బిలియనీర్ జార్జ్ సోరోస్ నుండి నిధులు పొందారని ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై అధికార పక్షం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ.. రాహుల్ గాంధీ తాను ఇచ్చిన నోటీసులో ఉన్న అంశాలకు మాత్రమే పరిమితమై మాట్లాడాలని, సభ ఇలా నడవడానికి వీల్లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. మీరు నోటీసులో ఉన్న విషయం మీదైనా మాట్లాడండి లేదా ఈ కొత్త అంశాల గురించి మాట్లాడాలనుకుంటే మరో నోటీసు ఇవ్వండి అని స్పష్టం చేశారు. విపక్ష సభ్యులు మాత్రం రాహుల్ గాంధీని ప్రసంగం కొనసాగనివ్వాలని డిమాండ్ చేశారు.పశ్చిమ ఆసియాలో యుద్ధం కారణంగా చమురు రవాణాకు కీలకమైన స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ మూతపడే ప్రమాదం ఉందని, ఇది భారతదేశ ఇంధన భద్రతను దెబ్బతీస్తుందని రాహుల్ హెచ్చరించారు. ఇలాంటి తీవ్రమైన అంశంపై చర్చకు ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందని ఆయన ప్రశ్నించారు. తర్వాత పశ్చిమ ఆసియా యుద్ధం కారణంగా ఏర్పడిన ఇంధన సంక్షోభంపై కేంద్రం తీసుకున్న చర్యల గురించి వివరించేందుకు హర్దీప్ సింగ్ పూరీ లేచారు. అయితే, ప్రతిపక్ష సభ్యులు సభలో పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ నిరసనలకు దిగారు. స్పీకర్ ఓం బిర్లా తాము అన్ని పక్షాలకు తగిన సమయం ఇస్తున్నామని, నిబంధనల ప్రకారమే సభ నడుస్తోందని స్పష్టం చేశారు. అయితే, ప్రభుత్వం మొండి వైఖరి వీడడం లేదని ఆరోపిస్తూ రాహుల్, ప్రియాంక సహా ఇండియా కూటమి నేతలు గురువారం సభా కార్యకలాపాలను బహిష్కరించి బయటకు వచ్చారు. సభ నిబంధనల ప్రకారమే నడుస్తుంది, ఎవరి మైక్‌ను స్విచ్ ఆఫ్ చేసే బటన్ స్పీకర్ దగ్గర ఉండదని స్పీకర్ స్పష్టం చేశారు.

## మ్మెల్యేల ఫిరాయింపుల కేసులో బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ

వెల్లడించారు.అయితే పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్‌చిట్ ఇవ్వడంతో ఆ నిర్ణయంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ తాజాగా మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ ఫిరాయించిన తమ పార్టీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్లను సుదీర్ఘంగా విచారణ చేపట్టిన జస్టిస్ సంజయ్ కరోల్ నేపథ్యంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తుది తీర్పు ఇచ్చింది. సుప్రీంలో ఈ కేసు విచారణ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తరఫున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు.పార్టీ ఫిరాయింపులు, ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి ఇప్పటికే దాఖలు చేసిన పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ జరిపారని వాటిపై తగిన నిర్ణయం తీసుకుని ఎమ్మెల్యేలకు క్లీన్‌చిట్ ఇచ్చిన విషయాన్ని లాయర్ అభిషేక్ మను సింఘ్వీ కోర్టుకు విన్నవించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను తెలంగాణ స్పీకర్ కార్యాలయం పరిష్కరించినట్లు చెప్పారు. ఈ వ్యవహారంలో అభిషేక్ మను సింఘ్వీ చేసిన వాదనలతో జస్టిస్ సంజయ్ కరోల్ బెంచ్ ఏకీభవించింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే స్పీకర్ తుది నిర్ణయం తీసుకుని తన తీర్పును వెలువరించినందున ఇక ఈ పిటిషన్లపై విచారణ జరపాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణ ముగిసినట్లు వెల్లడించింది. అదే సమయంలో తెలంగాణ స్పీకర్ తన తీర్పు కాపీలను ఫిర్యాదుదారులకు 2 రోజుల్లో ఇవ్వాలని సుప్రీంకోర్టు సూచించింది.

## హైదరాబాద్‌లో కల్తీ పెరుగు దందా

కలిసి తనిఖీలు చేపట్టారు. శాంపిళ్లను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు. వేడి పాలలో కాస్టిక్ సోడాను వేస్తే అది పెరుగుగా మారుతుంది. ఈ పెరుగును తింటే అనారోగ్యానికి గురవుతారని సంబంధిత అధికారులు వెల్లడించారు. కల్తీ పెరుగు గురించి సమాచారం రాగానే అధికారులు గోడౌన్‌పై దాడి చేశారు. ఈ పెరుగును వివిధ హోటళ్లు, ఫంక్షన్‌లకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

## లారీ ఎక్కి వెళ్లి కృష్ణ సినిమాలు చూసేవాడిని

నేను సినిమా అభిమానిని. సినిమా సాంకేతికంగా వేగంగా ముందుకు వెళుతుంది. ప్రేక్షకులని కట్టిపడేసే సినిమాలు ఇప్పుడు వస్తున్నాయి. బాహుబలి, కల్కి, అరుంధతి, ఆర్ఆర్ఆర్ లాంటి సినిమాలు అత్యున్నత సాంకేతిక విలువలతో వచ్చాయి. ఎన్టీఆర్, అక్కినేని నాగేశ్వర్ రావు తెలుగు సినిమాను హైదరాబాద్ తీసుకొచ్చారు" అని అన్నారు."కృష్ణ సినిమాలో అడ్వెంచర్స్ చేసారు. నేను కృష్ణ అభిమానిని. లారీ ఎక్కి వనపర్తికి వెళ్లి నేను సినిమాలు చేసే వాడిని. కృష్ణ ఏడాదికి 15 సినిమాలు చేసేవారు. ఇప్పుడు ఐదారేళ్లకు ఒక సినిమా చేస్తున్నాను. సినిమా సమాజాన్ని ప్రభావితం చేస్తుంది. సినిమాను పరిశ్రమగా గుర్తించి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. ఐటీ , ఫార్మాతో పాటు సినిమా పరిశ్రమ గొప్ప స్థాయికి తీసుకు వెళ్తాం. తెలుగు సినిమాకు కోలీవుడ్, శాండిల్ వుడ్, బాలివుడ్ పోటీ కాదు. హాలీవుడ్ సినిమాలు ఇక్కడ చిత్రీకరించాలి" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణానగర్ నుంచి గొప్ప సినిమాలు తీసే అనేక మంది సాంకేతిక నిపుణులు, కళాకారులు వస్తున్నారు. సినిమా పరిశ్రమ పెరగడానికి మా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. మన సినిమాలు హాలీవుడ్ కు వెళ్లాలి. భాష అడ్డంకి కాదు ఇప్పుడు. టాలెంట్ మాత్రమే ఇప్పుడు కనిపిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## క్రికెట్ స్కాం.. ఫరూక్ అబ్దుల్లాపై నాన్ బెయిలబుల్ వారెంట్

చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను మార్చి 30వ తేదీకి వాయిదా వేసింది. జేకేసీఏలో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఈ కేసులో నిందితులపై అభియోగాల నమోదు ప్రక్రియ కోసం గురువారం కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగానే న్యాయస్థానం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది. జేకేసీఏ అధ్యక్షుడిగా ఫరూక్ అబ్దుల్లా ఉన్న సమయంలో క్రికెట్ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను పక్కదారి పట్టించారని, భారీగా దుర్వినియోగం జరిగిందని ప్రధాన ఆరోపణగా ఉంది. ఈ కుంభకోణంపై ఇప్పటికే దర్యాప్తు చేపట్టిన కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ), ఫరూక్ అబ్దుల్లాతో పాటు పలువురిపై రణబీర్ పీనల్ కోడ్ (ఆర్‌పీసీ)లోని సెక్షన్ 120-బి (కుట్ర), 406 (విశ్వాసఘాతుకం), 409 (ప్రభుత్వ ఉద్యోగిగా నిధుల దుర్వినియోగం) కింద ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఫరూక్ అబ్దుల్లాతో పాటు జేకేసీఏ మాజీ అధికారులు అహ్సాన్ అహ్మద్ మీర్జా, మహ్మద్ సలీం ఖాన్, బషీర్ అహ్మద్ మిస్గర్‌లను కూడా సీబీఐ నిందితులుగా చేర్చింది. కోట్లాది రూపాయల నిధులు పక్కదారి పట్టినట్టు దర్యాప్తులో తేలిందని సీబీఐ తన ఛార్జిషీట్‌లో పేర్కొంది. చాలాకాలంగా కొనసాగుతున్న ఈ కేసులో, తాజా కోర్టు ఆదేశాలతో విచారణ ప్రక్రియ వేగవంతం కానుంది.

## అసెంబ్లీలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు ప్రస్తావిస్తా

కలిసి వినతి పత్రం అందచేశారు. ప్రభుత్వ తీరు వల్ల బెన్‌ఫిట్లు, పెన్షన్ బకాయిలు రాక మనోవేదనకు గురై ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని , వందల సంఖ్యలో అనారోగ్యం పాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించే వరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టబోమని, రిటైర్డ్ ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ అండగా అంటుందని, అసెంబ్లీ వేదికగా నిలదీస్తామని భరోసా ఇచ్చారు.

రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకపోవడానికి కారణం డబ్బులు లేక కాదు. ముఖ్యమంత్రికి మనసు రాక అని పేర్కొన్నారు. మూసీ బ్యూటిఫికేషన్ కోసం లక్షన్నర కోట్లు, ఫ్యూచర్ సిటీ కోసం లక్ష కోట్లు, అందాల పోటీల కోసం వందల కోట్లు, తన సోకుల కోసం నిర్వహించే ఫుట్‌బాల్ మ్యాచ్‌కు 100 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ కోసం వందల కోట్లు, వివిధ రాష్ట్రాల్లో వందల కోట్లతో పత్రిక ప్రకటనలు ఇచ్చే రేవంత్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించక పోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 98 వేల కోట్లకు టెండర్లు పిలిచారని, బడా కాంట్రాక్టర్లకు 40 వేల కోట్లు చెల్లించారని , కానీ ఉద్యోగులకు చెల్లించాల్సిన జీతాలు, బెనిఫిట్స్ కోసం మాత్రం డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. కమిషన్లు రావు కాబట్టి వీరికి బకాయిలు చెల్లించడం లేదని దుయ్యబట్టారు. అసెంబ్లీ సమావేశాల్లో సమావేశాల్లో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు, చెల్లించాల్సిన బకాయిలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు.

## హార్మోజ్ జలసంధి మూసే ఉంచుతాం

**– అమెరికాపై ప్రతీకార దాడులు ఆగవు**

**– పొరుగుదేశాలు అమెరికా స్థావరాలు మూసేయాలి**

**– ఇరాన్ కొత్తనేత మొజ్తబా ఖమేనీ తొలి ప్రకటన**

**– ప్రసారం చేసిన ఇరాన్ టెలివిజన్**

**టెహ్రాన్,** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చిన వేళ ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ సంచలన ప్రకటన విడుదల చేశారు. హోర్ముజ్ జలసంధిని మూసే ఉంచుతామని అన్నారు. హోర్ముజ్ జలసంధి మూసివేతను తన తండ్రి అయతొల్లా అల్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా అమెరికా-ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచే చర్యగా అభివర్ణించారు. ఆయన ప్రకటనను ఇరాన్ టెలివిజన్ ప్రసారం చేసింది. మొజ్తాబా మాత్రం కెమెరా ముందుకు రాలేదు. ఇరాన్ సుప్రీం నేతగా ఎన్నికైన తర్వాత ఆయన అధికారిక ప్రకటన విడుదల చేయడం ఇదే మొదటిసారి. మధ్యప్రాచ్యంలో శత్రులక్ష్యాలపై దాడులు కొనసాగిస్తామని కూడా మొజ్తాబా హెచ్చరించారు. అమెరికా స్థావరాలను మూసివేయాలని ఆయా దేశాలకు పిలుపునిచ్చారు. లేనిపక్షంలో దాడులు కొనసాగుతాయని హెచ్చరించారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ ప్రజలు చిందించిన రక్తం, ముఖ్యంగా మినాబ్‌లో జరిగిన పాఠశాల బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలకు ప్రతీకారం తీర్చుకునే విషయంలో వెనుకంజ వేసేది లేదన్నారు. యుద్ధంలో శత్రువులు కలిగించిన నష్టానికి ఇరాన్ పరిహారం కోరుతోందని మొజ్తాబా అన్నారు. పరిహారం చెల్లించని పక్షంలో అంతే మొత్తాన్ని వాళ్ల ఆస్తుల నుంచి తీసుకుంటుందని, అది సాధ్యం కాకుంటే అంతే మొత్తంలో ఆస్తులకు నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత కష్టకాలంలో దేశంలోని ప్రజలు, సంస్థలు కలిసికట్టుగా ఉండాలని, అమెరికా చెబుతున్న అబద్ధాలను తిప్పికొట్టాలని, జాతీయ సమైక్యతను చాటుకోవాలని కోరారు. ఇరాన్ అమరవీరుల ప్రతీకారం తీర్చుకుంటామని మెజ్తాబా ఖమేనీ ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రాంతంలోని అమెరికా స్థావరాలను మూసివేయాలని పిలుపునిచ్చారు.గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న సంఘర్షణ నేపథ్యంలో అమెరికా, హోర్ముజ్ జలసంధిపై కఠినమైన వైఖరిని ప్రస్తావించారు. 'ఈ ప్రాంతంలోని అన్ని అమెరికా స్థావరాలను వెంటనే మూసివేయాలి, లేకపోతే వాటిపై దాడి కొనసాగుతుంది' అని హెచ్చరించారు. కాగా, దాడుల్లో గాయపడి ఇప్పటి వరకు బయటకు కనిపించని సుప్రీం లీడర్ మోజ్తాబా ఖమేనీ ప్రకటనను ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్‌లో ఒక ప్రెజెంటర్ వినిపించారు. హోర్ముజ్ జలసంధి మూసివేత కొనసాగించాలని ఒక లెవరేజ్ సాధనంగా అది ఉండాలని ఆయన అన్నారు. పొరుగు దేశాల పట్ల ఇరాన్ విధానం సహకారంగా ఉంటుందని చెప్పడానికి ప్రయత్నించారు. 'ప్రాంతీయ దేశాలతో స్నేహపూర్వక సంబంధాలకు ఇరాన్ మద్దతు ఇస్తుంది. కానీ అమెరికన్ దళాలకు ఆతిథ్యం ఇవ్వకుండా వారిని హెచ్చరిస్తుంది' అని పేర్కొన్నారు.మరోవైపు ఇరానియన్ల రక్తానికి ప్రతీకారం తీర్చుకోవడానికి తాము వెనుకాడబోమని మోజ్తాబా ఖమేనీ స్పష్టం చేశారు. స్కూల్‌పై క్షిపణి దాడిలో సుమారు 110 మంది పిల్లలతో సహా168 మంది మరణించిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ పోరాటాన్ని ఆయన ప్రశంసించారు. అలాగే లెబనాన్, ఇరాక్, యెమెన్‌తో సహా ఈ ప్రాంతంలోని మిత్ర సాయుధ సమూహాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ హతమయ్యారు. ఈ దాడుల్లో గాయపడిన ఆయన కుమారుడైన మోజ్తాబా ఖమేనీ తన తండ్రి అధికారాన్ని దక్కించుకున్నారు.

## వేతన బిల్లు మంజూరు లంచం

**– ఎసిబికి చిక్కిన సీనియర్ అసిస్టెంట్**

యాదాద్రి ప్రభుత్వ ఉద్యోగికి రావలసిన వేతన బిల్లుల కోసం లంచం తీసుకున్న ట్రెజరరీ సీనియర్ అసిస్టెంట్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు సబ్ ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఎండీ ఖదీర్ విడదల వారిగా ఫోన్ పే ద్వారా రూ. 15 వేలు లంచం తీసుకున్నాడు.

అధికారి అవినీతిపై బాధితుడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. అనంతరం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఖదీర్ ఇంటిపై ఏసీబీ అధికారులు గురువారం మోత్కూర్‌లోని ఎస్‌టీవో కార్యాలయంపై దాడులు చేసి సోదాలు నిర్వహించారు. 38 రోజులకు సంబంధించిన వేతనం రూ. 1,09,384 కోసం బాధితుడు అధికారులను సంప్రదించగా తొలి విడతగా ఖదీర్ స్నేహితుడు సీనియర్ అసిస్టెంట్ నిరంజన్ అకౌంట్‌లోకి రూ.5 వేలు ట్రాన్స్‌ఫర్ చేయించాడు.చివరి రెండు విడతలు ఖదీర్‌కు ఫోన్ పే ద్వారా చెల్లించాడు. ఏసీబీ అధికారులు ఎస్‌టీవో సీనియర్ అసిస్టెంట్ ఖదీర్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి హైదరాబాద్‌లోని ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.

## నిధుల విడుదలలో నిర్లక్ష్యం

**– ఎమ్మెల్యేను నిలదీసిన సర్పంచ్‌లు**

యాదాద్రి భువనగిరి,: కాంగ్రెస్ పాలనపై ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిధుల కేటాయింపులో పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తున్నారంటూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని బీఆర్ఎస్ సర్పంచులు నిలదీశారు.

భువనగిరిలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమం రసాభాసగా జరిగింది. గ్రామాల అభివృద్ధికి నిధుల మంజూరు చేయాలని భువనగిరి, వలిగొండ మండలాల బీఆర్ఎస్ సర్పంచులు ఎమ్మెల్యే ప్రసంగాన్ని అడ్డుకున్నారు.కాంగ్రెస్ సర్పంచ్ లకే నిధులు ఇస్తున్నారని ఆరోపించారు.తమకు ఎందుకు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళా భవనాలు, సీసీ రోడ్ల మంజూరు లో చిన్న చూపు చూస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాజకీయాలు చేయవద్దని సర్దిచెప్పేందుకు ప్రయత్నించారు.

## టెన్త్ విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

నల్లగొండ,మార్చి12(ఆర్ఎన్ఎ): లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ ఆధ్వర్యంలో అద్దంకి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు అద్దంకి సునీల్ నల్లగొండ జిల్లా కేంద్రంలోని బాలికల వసతి గృహం ఏబీసీడీ క్యాంపస్ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ నాయకులు మాట్లాడుతూ.. పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ సభ్యులు ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిరణ్, రామకృష్ణ, అద్దంకి సునీల్, నల్లగొండ ఏఎస్‌డబ్ల్యూఓ స్వామి, హెచ్‌డబ్ల్యూఓస్ విజయలక్ష్మి, స్వప్న, దూసరి భారతమ్మ, తయాబా పాల్గొన్నారు.

## ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరతపై మోడీ మౌనం

### పార్లమెంటులో చర్చించాలన్న ఎంపి చామల

న్యూఢిల్లీ,: ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరతపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎందుకు మాట్లాడటం లేదని కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. పశ్చిమాసియా దేశాల్లో జరుగుతున్న యుద్ధంపై పార్లమెంట్‌లో ఎందుకు చర్చించడం లేదని నిలదీశారు. ఎల్పీజీ సమస్యను కేంద్రప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. 18వ లోక్‌సభలో కేంద్రప్రభుత్వం వాస్తవాలు మాట్లాడనీయడం లేదని ధ్వజమెత్తారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం మోదీ ప్రభుత్వ అజెండాగా మారిందని ఆగ్రహించారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడే మాటలను నరేంద్రమోదీ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ట్రంప్ చర్యలను మోదీ ఎందుకు వ్యతిరేకించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ట్రంప్‌నకు మోదీ ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ పరిస్థితులు, ప్రభావంపై ప్రధాని నరేంద్రమోదీ పార్లమెంట్‌లో మాట్లాడాలని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధరల పెరుగుదల, కొరతపై పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద ఇండియా కూటమి ఎంపీలు నిరసన వ్యక్తం చేశారు. కట్టెల పొయ్యిలు, వంట పాత్రలు, ఎల్పీజీ సిలిండర్ల పోస్టర్లతో నిరసనకు దిగారు. విపక్షాల ఆందోళనలో ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, ఇండియా కూటమి ఎంపీలు పాల్గొన్నారు. ఈ ధర్నాలో కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు

## నిజాయితీ చాటుకున్న కాంగ్రెస్ పార్టీ

### యువజన మండల అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్



వెల్దండ మార్చి 12 (అక్షర గళం) వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్ తనకు దొరికిన పర్సును బాధితునికి అప్పగించి మట్ట భరత్ గౌడ్ తన నిజాయితీని చాటుకున్న సంఘటన గురువారం వెల్దండ మండల కేంద్రంలోని మహబూబ్ నగర్ జిల్లా ఐజ మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన ఈడిగ లచ్చ గౌడ్ తన పర్సును పోగొట్టుకున్నాడు అందులో 5000 రూపాయలతో పాటు తన ఆధార్ డ్రైవింగ్ లైసెన్సు పాన్ కార్డు ఓటర్ ఐడి కార్డు ఉన్నాయి ఈపర్సు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్ కు దొరకడంతో వెంటనే పర్సు నా దగ్గర ఉందని వెంటనే వాట్సాప్ గ్రూప్ లలో షేర్ చేశాడు బాధితుడు లచ్చ గౌడ్ మండల కేంద్రానికి విచ్చేసి భరత్ గౌడ్ పర్సును బాధితునికి లచ్చ గౌడ్ అప్పగించారు లచ్చ గౌడ్ మట్ట భరత్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బడక రామకృష్ణ, కోటి మట్ట శేఖర్ గౌడ్ మధు పుట్ట శివ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఆశా వర్కర్ల కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



అక్షర గళం, కూకట్ పల్లి : ఆశా వర్కర్ల కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారుకూకట్ పల్లి నియోజకవర్గం లోని ఆశాల తరఫున కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని ఆశా వర్కర్లతో పాటు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ కలిసి ఆశా వర్కర్ల సమస్యలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాలకు ఫిక్స్డ్ వేతనం 18000 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆశాలకు హామీ ఇచ్చింది హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆశలకు గ్రాడ్యుటీ రిటర్మెంట్ బెనిఫిట్ లు అవకాశాలు కల్పించాలని క్యాజువల్, మెడికల్ లీవ్లను మంజూరు చేయాలని ఆశల సమస్య పై కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడాలని విన్నపించారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు డి అనిత, భాషమ్మ, సబియా, వినోద, సంతోష్ బాయ్, రాజేశ్వరి, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు

## విధానాలు అనే విషయంలో అగ్రస్థానం సాధించిన విద్యార్థి మనస్విత



అక్షర గళం, బేగంపేట : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బేగంపేట్ విద్యార్థి మనస్విత చికిలే, భారత ప్రభుత్వం , విధానాలు అనే విషయంలో అగ్రస్థానాన్ని సాధించింది. కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి మార్గదర్శి , కళాంజలి మేనేజింగ్ డైరెక్టర్ శైలజ కిరణ్ లు పాల్గొని వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

## నేడు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి మార్చ్ 12 (అక్షర గళం): కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని ఆమనగల్ మున్సిపాలిటీ లోని పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆమనగల్ పట్టణంలోని కళ్యాణి గార్డెన్ నందు శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఇఫ్తార్ విందు ఉప్పల వెంకటేశ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని ముస్లిం సోదరులు పెద్ద ఇఫ్తార్ విందులో హాజరుకావాలని బి ఆర్ ఎస్ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గం ఉప్పల టీం పిలుపునిచ్చారు.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తల్లికి నివాళులర్పించిన బి ఆర్ ఎస్ నాయకులు.



కల్వకుర్తి మార్చి 12( అక్షర గళం) కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ తల్లి మంగమ్మ ఇటీవల మృతి చెందారు. గురువారం కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను పరామర్శించి మంగమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమములో మాజీ జెడ్పిటిసి జరుపుల దశరథ నాయక్,తాళ్ల సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్ పాండు గౌడ్, బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

## తెలంగాణ రౌండప్

మంగళవారం - 29 అక్టోబర్ 2024 - పేజీలు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని

# దిగ్విజయం చేయాలి

### - మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి









అక్షర గళం, మేడ్చల్ ప్రతినిధి : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు దిగ్విజయం చేసేందుకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై నూతన మున్సిపల్ ఛైర్పర్సన్స్, కౌన్సిలర్లు, అధికారులకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఫైజాన్ అహ్మద్, అదనపు కలెక్టర్ రెవిన్యూ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ చంద్రవతి, ట్రాఫిక్ ఏ సి పి వెంకట్ రెడ్డి, జిల్లా మార్కెంటింగ్ ఛైర్మన్ నర్సింహయాదవ్, జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఐ కమీషన్ సభ్యులు జైపాల్ రెడ్డి లు హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించేలా అధికారుల సమన్వయంతో కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, వార్డ్ మెంబెర్స్ కృషి చేయాలన్నారు. మార్చి 6 నుండి ప్రారంభమైనఈ కార్యక్రమం జూన్ 12 వరకురాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో 5 స్థాయిలలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా ఒ రాష్ట్ర స్థాయి కార్యక్రమాలలో 10 థీమ్స్ గురించి కలెక్టర్ వివరించారు. కీలకమైన ప్రజా సంక్షేమ పథకాల అమలు విషయంలో ఎంపిక, అర్హతలు పరిశీలించి అధికారులు క్లుప్తంగా వివరంగా వివరించాలని కలెక్టర్ సూచించారు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. 99 రోజులపాటు పది అంశాలతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 2న గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి ఇందులో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజాప్రతినిధులు కీలకంగా ఉండాల్సినందున వారికి సమగ్రంగా అవగాహన కల్పించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఏమైనా సందేహాలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. అనంతరం విద్యా, వైద్య, వ్యవసాయం, మహిళ యువత సంక్షేమం పర్యావరణం, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాల పై తమ తమ శాఖల ద్వారా నిర్వహించే కార్యక్రముల పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. పోలీస్, రవాణ, ట్రాఫిక్, ఆర్టీసి శాఖల తరపున డ్రగ్స్ నియంత్రణ, రహదారి భద్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వ్యర్థ పదార్థాలను అడవులలో వేయకుండా అడవులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని, మొక్కలను విరివిగా నాటుతూ ప్రకృతిని కాపాడాలని అటవీ శాఖ అధికారులు తెలిపారు. 99 రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై రూపొందించిన పాటలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నూతనంగా ఎన్నికైన ఛైర్మన్లు, వార్డు మెంబర్లు, మున్సిపల్ కమీషనర్లు,

## జాతీయ మహిళా కమిషన్ , స్థానిక యంత్రాంగం కలిసి పనిచేస్తే

# మహిళల సమస్యలకు న్యాయం జరుగుతుంది.

### జాతీయ మహిళా కమిషన్ చైర్మన్ విజయ రహత్కర్




అక్షర గళం, మేడ్చల్ ప్రతినిధి : జాతీయ మహిళా కమిషన్ , స్థానిక యంత్రాంగం కలిసి పనిచేస్తే, మహిళల సమస్యలకు ఖచ్చితంగా త్వరగా న్యాయం జరుగుతుందని జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ విజయ రహత్కర్ అన్నారు. గురువారం మల్కాజిగిరి పోలీస్ కమీషనర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమానికి జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ విజయ రహత్కర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి డిజిపి శివధర్ రెడ్డి, అడిషనల్ డిజిపి చారుసిన్హా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, మల్కాజిగిరి సిపి అవినాష్ మహంతి, ఫ్యూచర్ సిటి కమీషనర్ సుధీర్ బాబు, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ జాతీయ మహిళా కమిషన్ ద్వారా జరుగుతున్న ఈ 'మహిళా జన్ సున్వాయ్' (ప్రజా విచారణ) కార్యక్రమానికి మల్కాజిగిరి, హైదరాబాద్ యంత్రాంగం అంతా ముందుకు వచ్చి సహాకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. దేశం నలుమూలల నుండి మాకు ఎన్నో ఫిర్యాదులు అందుతుంటాయని, కానీ చాలా మంది మహిళలు ఢిల్లీ వరకు రాలేరని, అందుకే మేమే వారి వద్దకు వెళ్లాలని నిర్ణయించుకొని 'జాతీయ మహిళా కమిషన్ మీ చెంతకు' అనే ఈ కార్యక్రమం ప్రారంభించి ఇప్పటివరకు మేము దాదాపు 100 జన సున్వాయ్ కార్యక్రమాలను పూర్తి చేశామన్నారు. మార్చి 8, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మేము ఒకేసారి దేశవ్యాప్తంగా సుమారు 500 జిల్లాల్లో ఈ విచారణలు నిర్వహించాలని నిర్ణయింకొని, దీని ద్వారా సుమారు 15 నుండి 20 వేల కేసులను పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జాతీయ మహిళా కమీషన్ కు దేశ నలుమూలల నుండి ఎన్నో ఫిర్యాదులు అందుతాయని, వారందరు ఢిల్లీ వరకు రాలేరని, ఈ మహిళ జన్ సున్వాయ్ కార్యక్రమం ద్వారా మహిళల సమస్యలను పరిష్కరించడానికి జాతీయ మహిళా కమీషన్ మీ చెంతకే వచ్చిందన్నారు. ఇక్కడ కూడా చాలా మంది మహిళలకు న్యాయం జరుగుతుందని, వారు సంతోషంగా ఇంటికి వెళ్తారని ఆశిస్తున్నానన్నారు. మల్కాజిగిరి సిపి ఆఫీస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 30 కేసుల హియరింగ్ జరిగిందని, అతి త్వరగా పరిశీలించి పరిష్కరిస్తామని, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, మల్కాజిగిరి ఎంఆర్ఓ సీతారాం, డిడబ్ల్యూఓ శారద, డిఆర్డిఓ సాంబశివరావు, డిఎం అండ్ హెచ్ఓ ఉమాగౌరి, జిల్లా మైనారిటి అధికారి కాంతమ్మ, జిల్లా హౌజింగ్ అధికారి రమణమూర్తి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే అభివృద్ధి సమాజంలో గుర్తింపు

## విద్యావేత్త డాక్టర్ సురభి వెంకటేశ్వరరావు






కల్వకుర్తి మార్చ్ 12 (అక్షర గళం): సమాజంలో ప్రతి ఒక్కరూ విద్యాతోనే గుర్తింపు లభిస్తుందని అభివృద్ధి చెందడంతో పాటు అత్యున్న స్థానంలో నిలుస్తారని ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సురభి వెంకటేశ్వరరావు కల్వకుర్తి పి ఎ సి ఎస్ సి ఈ ఓ వెంకట్ రెడ్డి అన్నారు గురువారం కల్వకుర్తి మండల గుండూర్ జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడుకోలు సమావేశంలో పాల్గొన్నారు అనంతరం డాక్టర్ సురభి వెంకటేశ్వర మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యంతో చదువుకొని సమాజంలో విద్యావంతులుగా ఎదిగి గుర్తింపు పొందాలన్నారు. తన సొంత నిధులతో పాఠశాలకు సురభి వెంకటేశ్వరరావు సౌండ్ సిస్టం అందజేస్తానని పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వేదిక నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అవసరమయ్యే ఎగ్జామ్ పాడ్స్ కంబాక్సును అందజేశారు. పదవ తరగతి విద్యార్థులకు చురుకుగా ఉండేందుకు ఉదయం అల్పాహారం అందిస్తున్న పి ఏ సి ఎస్ సి ఈ ఓ వెంకట్ రెడ్డిని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. పాఠశాల ఆవరణలో శిథిలావస్థానం ఉన్న భవనాలకు ఆర్ ఎన్ బి ఏ ఈ సోహెల్ తో సురభి వెంకటేశ్వర్ రావు పరిశీలించారు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు త్వరగా తిను పాత భవనాలు తొలగించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఓ ఏ ఈ సోహెల్ ను సురభి వెంకటేశ్వరరావు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా సురభి వెంకటేశ్వర రావు వెంకట్ రెడ్డిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాఠశాలలో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య ఉపాధ్యాయురాలు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వసంత కాంగ్రెస్ పార్టీ గుండూరు ఇన్చార్జి నంబి శంకర్ సీనియర్ నాయకులు డాక్టర్ వెంకటయ్య పోజు గంటి రాజు వార్డు సభ్యులు పోతుగంటి అశోక్ పోతరపల్లి రాధా మెంట జంగమ్మ లింగమయ్య కురువ సంఘం అధ్యక్షులు భీమయ్య ఎన్మథ రావు పెద్ద నాగయ్య మొగిలి రమేష్ పోతరపల్లి మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య తోనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు

### తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఉప సర్పంచ్ అజీజ్

### హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



కల్వకుర్తి మార్చి 12 (అక్షర గళం)విద్య తోనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు.గురువారం తలకొండపల్లి మండలం వెల్జాలు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఈ సందర్భంగామాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు మంచిగా ఎగ్జామ్ రాసి పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు దాత వానరాశి వెంకటేష్ ప్యాడ్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ డైరెక్టర్, చర్ల వెంకట్ రెడ్డి ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్, మాజీ జెడ్పి కోఆప్షన్ ముజిబర్ రహ్మాన్,హైస్కూల్ హెడ్మాస్టర్ నసీమ సుల్తానా, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, తదితరులు పాల్గొన్నారు.










# కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ కుమార్



వెల్దండ మార్చి 12 (అక్షర గళం) వెల్దండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో మరియు యుఆర్ఎస్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మరియు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టి ఎస్ యూ టి ఎఫ్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుతెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు దశల పోరాటాలలో భాగంగా గురువారం వెల్దండ మండల కేజీబీవీ పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బాల్ రాజ్ మాట్లాడుతూ కేజీబీవీ, యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, 29 రోజుల సమ్మె కాలానికి వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని, మినిమం టైం స్కేలు వర్తింపజేయాలని, కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవ్ మంజూరు చేస్తూ, నైట్ డ్యూటీలను మినహాయింపు చేసి కేర్ టేకర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ నాయకత్వంలో జరగబోయే జిల్లాస్థాయి మరియు రాష్ట్రస్థాయి పోరాటాలను నిర్వహిస్తుందని సిబ్బంది మరియు ఉద్యోగులు అందరూ తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటంలోకి రావాలని కోరారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ కేజీబీవీ ప్రత్యేక అధికారిణి ప్రవంతి ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు వీ=జ సిబ్బంది, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు

# ఎంపీడీకే అరుణ సహకారంతో ఊరుకొండ మండల రోడ్లకు మహర్దశ

### కేంద్రం నిధులతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

### బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి




కల్వకుర్తి మార్చ్ 12 (అక్షర గళం): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మౌలిక వసతుల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని మహబూబ్నగర్ ఎంపీ అభివృద్ధి ప్రదాత డీకే అరుణ పార్లమెంట్ పరిధిలో ని పట్టణాలు గ్రామాలు అభివృద్ధి పతంలో దూసుకుపోతున్నాయని అభివృద్ధియే దేయంగా ఎంపీడీకే అరుణ పనిచేస్తున్నారని రాష్ట్ర బిజెపి నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు గురువారం ఊరుకొండ మండల పరిధిలోని మాదారం పరిధిలోని చెన్నాయిపల్లి గ్రామంలో ఎంపీడీకే అరుణ నిధుల నుండి మంజూరైన సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసి ఊరుకొండ బిజెపి మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు అనంతరం ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఊరుకొండ మండలం అభివృద్ధి కోసం అభివృద్ధి ప్రదాత ఎంపీడీకే అరుణ 70 లక్షల నిధుల మంజూరు చేయడం జరిగిందని ఊరుకొండ మండల పరిధిలోని రోడ్లకు మహాదశ రాబోతుందని అన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంపీడీకే అరుణ నెరవేరుస్తున్నారని ఎంపీ సహకారంతో జడ్చర్ల నియోజకవర్గ రూపురేఖలు మారుస్తామని అన్నారు ఈ సందర్భంగా ఊరుకొండ మండలా అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ఎంపీడీకే అరుణకు బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి మాజీ మండల ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి పరశురాములు ఉపాధ్యక్షులు రవీందర్ బూత్ అధ్యక్షులు మల్లేష్ రవీందర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి శంకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సురేందర్ రెడ్డి శ్రీను చలపతి బిజెపి కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



కల్వకుర్తి మార్చి 12 (అక్షర గళం) మున్సిపాలిటీలోని 16వ వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ భూమిపూజ చేసి ప్రారంభించారు. పనులను త్వరితగతిన చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, రమాకాంత్ , రామ్ రెడ్డి బంగారి, నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కు శుభకార్య ఆహ్వాన పత్రిక అందజేత



కల్వకుర్తి మార్చి 12 (అక్షర గళం) కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి గురువారం ఊరుకొండ మండల పరిధిలోని బొమ్మరాజు పల్లి గ్రామ ఉపసర్పంచ్ బోయ తిరుపతి హైదరాబాదులోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి తన పిల్లల నూతన పట్టు వస్త్రలాకరణ కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బొమ్మరాజు పల్లి గ్రామ ఉప సర్పంచ్ బోయ తిరుపతి,పవన్ వాల్మీకి,పాండు వాల్మీకి,విజయ్ యాదవ్,పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యం ప్రజానాట్యమండలి లక్ష్యం

## ప్రజా నాట్య మండలి డైరీ ఆవిష్కరణ




కల్వకుర్తి మార్చి 12 (అక్షర గళం)పట్టణంలోని యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం భవనంలో గురువారం ప్రజానాట్య మండలి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ అధ్యక్షుడు ఏపీ మల్లయ్య మాట్లాడుతూ. సామాజిక చైతన్యం కల్పించడం లక్ష్యంగా ప్రజానాట్య మండలి ముందుకు వెళుతుందని అన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, అంతటి కాశన్న, జగన్, భీమరాజు, బీ.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక https://aksharagalam.com
అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం
శుక్రవారం, మార్చి 13, 2026

# తిరుపతిలో మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం

**తిరుపతి** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం నాడు తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్నారు. టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అయనకు స్వాగతం పలికారు. తరువాత లోకేష్ కార్యకర్తలు, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సాగర్ డిఫెన్స్ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడానికి అయన వచ్చారు. బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద అటానమస్ మారిటైం షిప్ బిల్డింగ్, సిస్టమ్స్ సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసారు. దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్ ను సాగర్ డిఫెన్స్ సంస్థ అభివృద్ధి చేయనుంది. మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి, 750 మందికి పైగా ఉద్యోగాల కల్పన జరగనుంది.

# ఇండ్ల స్థలాలు కేటాయించడం హర్షణీయం

## - మాజీ కార్పొరేటర్ విజయా రెడ్డి

ఇందిరమ్మ ప్రభుత్వం అందరికీ అండగా నిలబడుతుందని,ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించడం హర్షణీయమని మాజీ కార్పొరేటర్ విజయా రెడ్డి పేర్కొన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాడు ఇండ్లు కోల్పోయిన తొమ్మిది మంది మహిళలతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా విజయా రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిమ్స్ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామని పేర్కొంటూ ఎర్రమంజిల్ లోని కొంతమంది ఇండ్లను ఇష్టారాజ్యంగా కూల్చివేతలు చేశారని, అందులో తొమ్మిది మందికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్రమంజిల్ లోనే ఇండ్ల స్థలాలను కేటాయిస్తూ జి ఒ విడుదల చేయడం హర్షణీయం అని తెలిపారు. అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిరంకుశంగా ఇంట్లో పేషెంట్ ఉన్నా కూడా చూడకుండా ఇండ్ల కూల్చివేతలు చేశారని, అప్పటి నుండి తాము న్యాయస్థానంలో ఇదే విషయమై పోరాటం చేశామని, పేదల పార్టీగా పేరున్న తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల సహకారంతో ఈ తొమ్మిది మంది మహిళలకు ఇదే ఎర్రమంజిల్ లో ఇండ్ల స్థలాలను కేటాయిస్తూ జి ఒ ను తేవడం సంతోషకరం అని అన్నారు.

# మార్చి 17న చేతి వృత్తిదారుల మహాధర్నా

**ఇందిరాపార్క్** రాష్ట్ర ప్రభుత్వం 2026-27సం.ము ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో చేతి వృత్తిదారుల సంక్షేమానికి 25 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని,గత బడ్జెట్ లో కేటాయించిన నిధులు మార్చి చివరి వరకు మొత్తం ఖర్చు పెట్టాలని, సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం.వి. రమణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు హైదరాబాద్ లోని వృత్తిదారుల భవనంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలు అమలు చేయాడం లేదు, ప్రతి సంవత్సరం బడ్జెట్లో 25 వేల కోట్ల నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం బాధాకరం అన్నారు, వృత్తిదారుల రాష్ట్ర కార్పొరేషన్, ఫెడరేషన్ లకు గత సంవత్సరం బడ్జెట్ లో కేటాయింపులే తక్కువ ఉన్నాయని అవి కూడా ఖర్చు చేయలేదని అన్నారు. ఈ సంస్థలు పేరుకు మాత్రమే ఉన్నాయని, వీటికి నిధులు విధులు ఎలాంటి కేటాయింపులు లేవని, వీటితో వృత్తిదారులకు ఎలాంటి ఉపయోగం జరగడం లేదని అన్నారు. కేటాయించిన 1018 కోట్లు ఈనెల చివరి వరకు విడుదల చేసి ఖర్చు చేయాలన్నారు. 2026-27 బడ్జెట్ లో వృత్తిదారుల సంక్షేమానికి 25 వేల కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీసీ సబ్ ప్లాన్ చట్టం చేయాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని, వర్గీకరణ చేయాలని, వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరిగే వృత్తిదారుల మహా ధర్నాకు కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, గొర్రెలు, మేకల పెంపకం దారులు, రజక వృత్తిదారులు, విశ్వకర్మ వృత్తిదారులు వడ్రంగి, ఇనుము పని, బంగారం, ఇత్తడి, శిల్పాలు చెక్కుట,క్షౌర వృత్తిదారులు, మేదర, దూదేకుల, కుమ్మరి, దాసరి, సగర, ఉప్పర,బట్రాజులు, బోయ, పూసల, టైలర్, బ్యాండు, వాయిద్య, ఒగ్గు, మందహెచ్చుల, దుబ్బల కొలుపు, పడపోత్ర, గంగిరెద్దుల, జెట్టి, ఏనూటి తదితర సాంస్కృతిక వృత్తులవారు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు

# గంజాయి కేసులో ఏడుగురు అరెస్టు



**సికింద్రాబాద్**(నిషేధిత గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురు నిందితులతో పాటు నలుగురు వినియోగ దారులను పోలీసులు అరెస్ట్ చేసారు. వారి నుండి 4.38 లక్షల విలువైన 11.5కిలోల గంజాయి, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ టాస్కోర్స్, చిలకల గూడ సంయుక్త దాడుల్లో నిందితులు పట్టుబడ్డారు. ఒడిశాకు చెందిన సుభాష్ మిషాల్, పవిత్ర బీరా, బాపున్ బిడికి లను రిమాండ్ కు పంపారు. సులభంగా డబ్బులు సంపాదించాలని ఒడిశా నుండి హైదరాబాద్ కు గంజాయిని తరలించి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. గంజాయి సరఫరా చేస్తున్న ఒడిశాకు కు చెందిన ప్రధాన నిందితుడు మల్లి పరారీలో ఉన్నట్లు వెల్లడించారు.

# కావూరికి నివాళులర్పించిన బీజేపీ నేతలు

**హైదరాబాద్** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, బంజార హిల్స్ లోని మాజీ కేంద్రమంత్రి కావూరి సాంబశివరావు నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కావూరి సాంబశివరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఈ కఠిన సమయంలో వారికి మనోధైర్యం, శక్తిని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు మరణం పట్ల బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ తరఫున, అలాగే వ్యక్తిగతంగా తన తరఫున ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.రైతు కుటుంబం నుంచి వచ్చిన కావూరి సాంబశివరావు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవలో విశేషమైన సేవలు అందించారని అన్నారు. ఐదుసార్లు ఎంపీగా ఎన్నికై, కేంద్ర మంత్రిగా కూడా దేశానికి సేవలందించారని గుర్తు చేశారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో 1984లోనే స్కిల్ డెవలప్మెంట్కు సంబంధించిన కార్యక్రమాలను ప్రారంభించారని, అవి తర్వాత కాలంలో అనేక ప్రభుత్వాలకు మార్గదర్శకంగా మారాయని తెలిపారు.

# సౌభాగ్య జ్యువెల్లర్స్‌లో ప్రత్యేక 92.5 ప్యూర్ సిల్వర్ కలెక్షన్ ప్రారంభం

**హైదరాబాద్** హైదరాబాద్ బంజారాహిల్స్ లోని సౌభాగ్య జ్యువెల్లర్స్ తమ కొత్త సిల్వర్ జ్యువెల్లరీ కలెక్షన్ను లాంచ్ చేశారు. 92.5 ప్యూర్ సిల్వర్తో తయారు చేసిన ఈ ఆభరణాలు సంప్రదాయం, నైపుణ్యం, ఆధునిక శైలిని కలిపి అందంగా రూపొందించారు. ఈ కలెక్షన్లో టెంపుల్ జ్యువెల్లరీ ప్రధాన ఆకర్షణ. దక్షిణ భారత ఆలయ శైలులు, దివ్యమైన మోటిఫ్ల నుంచి ప్రేరణ పొందిన ఈ డిజైన్లు భక్తి భావనను, కళాత్మకతను ప్రతిబింబిస్తాయి. పండుగలు, పెళ్లిళ్లు, సాంప్రదాయ దుస్తులకు ఈ ఆభరణాలు సరైన ఎంపిక.సర్టిఫైడ్ 92.5 స్టెర్లింగ్ సిల్వర్తో తయారు చేసిన ఈ ఆభరణాలు అత్యుత్తమ శుద్ధత, బలమైన నిర్మాణం, నిశితమైన పనితనాన్ని కలిగి ఉన్నాయి. సౌభాగ్య జ్యువెల్లర్స్ ప్రతినిధి మాట్లాడుతూ, "వెండి ఒక లోహం మాత్రమే కాదు ? అది భావోద్వేగం, సంప్రదాయం మరియు మన గుర్తింపును ప్రతిబింబిస్తుంది" అని తెలిపారు.

# యుద్ధం సాకుతో జరుగుతున్న బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి

## - సరసమైన ధరలకు వంటగ్యాస్, ఇతర సరుకులు అందించాలి: - సిపిఎం

**ఆత్మకూరు :** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దురాక్రమణ దాడి తర్వాత లాభాపేక్షతో బడా వ్యాపారస్తులు సాగిస్తున్న బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టి సరసమైన ధరలకు వంటగ్యాస్, ఇతర సరుకులు అందించాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, ఏ. సురేంద్ర, షైక్ ఇస్మాయిల్, వీరన్నలు మాట్లాడుతూ వంటగ్యాస్ ధర పెరగడంతో పాటు బ్లాక్ మార్కెటింగ్ వల్ల సిలిండర్లు దొరకని కారణంగా దేశమంతటా నగరాలు, పట్టణాల్లో హోటళ్లు మూతపడడం లేదా కొన్ని రకాల వంటకాలు లభించడం లేదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే సాధారణమైన తోపుడుబండ్లు, చిన్న చిన్న హోటళ్ల నిర్వాహకుల బతుకులు బజారున పడతాయి. అసంఘటిత కార్మికులు, చిరుద్యోగులకు లభించే టీ, టిఫిన్, భోజనం సరసమైన ధరకు దొరక్కుండా పోయే ప్రమాదం ఏర్పడుతుంది. ఈలోగా వాటి ధరలు అమాంతం పెరిగిపోతాయి. వంటగ్యాస్ కొరత మూలంగా ఆహార లభ్యత మొదలు ఉపాధి వరకు వివిధ రూపాల్లో సమాజంపై దుష్ప్రభావం పడుతుంది. ఇప్పటికే గృహ వినియోగదారులు సిలిండర్ కోసం బుక్ చేస్తుంటే తగిన స్పందన ఉండడం లేదు. ఇంతకుముందు బుక్ చేసిన వారికి కూడా ఐదారు రోజులైనా గ్యాస్ బండ రావడం లేదు. ఇళ్లలో, మార్కెట్లలో ఇటువంటి సమస్యలు ఏర్పడుతుండగా వ్యవసాయ రంగానికి కూడా ఎరువుల లభ్యత సమస్యగా మారనుంది. గ్యాస్ కొరత రాకుండా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టాలి. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలనంతరం పెట్రోలు, డీజిల్ ధరలు కూడా పెరుగుతాయని వార్తలు వస్తున్నాయి. దాంతో సరుకు రవాణా, ప్రజా రవాణా కూడా భారమవుతాయి. గల్ఫ్‌కు ఎగుమతులు ఆగిపోయిన దృష్ట్యా గుడ్లు, పండ్లు, బియ్యం, ఆక్వా, గ్రానైట్ తదితర సరుకులు నిల్వపడిపోతున్నాయి. వ్యాపారస్తులు రైతుల నుండి వీటిని ధరలు తగ్గించి కొంటున్నారు. ఇరాన్ పక్కనే ఉన్న స్ట్రెయిట్ ఆఫ్ హర్మూజ్ మూత లేదా ఆంక్షల వల్ల ఎగుమతి, దిగుమతులపై తీవ్ర ప్రభావం పడింది. దీన్ని సాకుగా చూపి బడా వ్యాపారస్తులు, మిల్లర్లు ధాన్యం, అరటి సహా పండ్లు తదితర వ్యవసాయోత్పత్తుల ధరలు తగ్గించేస్తున్నారు. ఎగుమతులు సజావుగా సాగడానికి యుద్ధం ఆటంకమవుతుంది. రైతులకు, వినియోగదారులకు రక్షణ కల్పించాల్సిన మోడీ ప్రభుత్వం బడా వ్యాపారస్తుల కొమ్ముకాస్తోంది. ఈ పరిస్థితికి కేంద్ర ప్రభుత్వం యుద్ధాన్ని సాకుగా చూపుతోంది. ఇరాన్ పై యుద్ధానికి తెగబడింది, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు మూల కారణం ముమ్మాటికి అమెరికా ఇజ్రాయిల్ లే! ప్రధానిపై ఒత్తిడి తేవాలని కోరుతున్నాం.

# ముగ్గురు దొంగలు అరెస్టు



**ఏలూరు** ఏలూరు నగరంలో దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఏడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ తెలిపారు. వేరు వేరు ప్రాంతాలకు చెందిన తుత్తిక శ్రీనివాస్ చల్లా విజయ్ కుమార్ లక్ష్మీ శ్రీనివాసులు ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించమని తెలిపారు. కేసును త్వరితగతిన చేదించడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన టూటౌన్ సీఐ అశోక్ కుమార్ ఎస్సైలు రామకృష్ణ మధు వెంకటరాజా ఏఎస్ఐ ఏసు హెడ్ కానిస్టేబుల్ రవి లను డిఎస్పి శ్రావణ్ కుమార్ అభినందించారు

# రూ.4 లక్షల కల్తీ మిరపకాయ పొడి పట్టివేత



**వరంగల్** వరంగల్ ఏనుమాముల పీఎస్ పరిధిలోని సాయి సిద్ధార్థ్ ఇండస్ట్రీ మిరపకాయల పొడి-గ్రైండింగ్ వర్క్స్ పై దాడి జరిగింది. ఈ దాడిలో నిందితుడి వద్ద నుంచి రూ.4 లక్షల విలువైన మిరపకాయ పొడి స్టాక్ ను టాస్కోర్స్ స్వాధీనం చేసుకుంది. నిందితుడు బీర్తి సురేశ్ ను స్వాధీనం చేసుకున్న సొత్తుతో పాటు ఏనుమాముల పోలీసులకు అప్పగించినట్లు టాస్కోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు.

# కోటలో రూ.44, 307 విలువైన పొగాకు ఉత్పత్తుల పట్టివేత



**వరంగల్** వరంగల్ తూర్పుకోటలో పోశాల జగదీశ్వర్ అనే వ్యక్తి నిషేధిత పొగాకు ఉత్పత్తులను నిల్వ చేసి, పాన్ షాపులు, కిరాణా షాపుల్లో విక్రయిస్తున్నట్లు మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేశ్ తెలిపారు. హనుమాన్ జంక్షన్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు జగదీశ్వర్ అనుమానాస్పదంగా కనిపించడంతో, అతడి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా రూ.44,307 విలువైన పొగాకు ఉత్పత్తులు లభ్యమయ్యాయి. వాటిని స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేశారు.

# బద్వేల్‌లో వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బద్వేలు** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకొని 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా బద్వేలు పట్టణంలోని వైయస్సార్ విగ్రహం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ వైయస్సార్ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు.

# యువతకు దిశానిర్దేశం చేసిన 'మెగా ఇంపాక్ట్ 2026'

## - ప్రారంభించిన జేసీ గోవింద రావు, కమిషనర్ మౌర్య మరియు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.....?



**తిరుపతి** డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక మహతి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన 'మెగా ఇంపాక్ట్ 2026' అవగాహన సదస్సు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది.వేలాది మంది విద్యార్థులు, యువత పాల్గొన్న ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, మరియు తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సదస్సులో ప్రముఖ సైకాలజిస్టులు, మోటివేషనల్ స్పీకర్లు యువతకు కెరీర్ ప్లానింగ్, ఒత్తిడి నిర్వహణ మరియు నాయకత్వ లక్షణాలపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, వివిధ కళాశాలల అధ్యాపకులు మరియు భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమం

**వికారాబాద్** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక ఎంతగానో దోహదపడుతుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ పట్టణ కేంద్రంలో నర్సింగ్ ఫంక్షన్ హాల్ నందు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్ లకు శిక్షణ మరియు సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించి ఎన్నికైన నూతన సర్పంచ్ లు మరియు పురపాలక సంఘం ఎన్నికలలో విజయం సాధించి ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లకు స్పీకర్ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైనమిక్ నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో, దేశంలో పెద్ద స్థాయికి ఎదిగిన ప్రజాప్రతినిధులు ఎక్కువ మంది సర్పంచ్ లుగా, కౌన్సిలర్లు గా రాజకీయ జీవితం ప్రారంభించిన వారేనని, నేను కూడా ఎంపీటీసీ గా రాజకీయ జీవితం ప్రారంభించి ఎంపీపీగా తదుపరి శాసనసభ్యునిగా, మంత్రిగా, ఇప్పుడు రాష్ట్రంలో శాసన వ్యవస్థలో అత్యంత ఉన్నతమైన అసెంబ్లీ స్పీకర్ గా ఉన్నానని తెపుతూ...కింది స్థాయి నుండి వచ్చిన ప్రజాప్రతినిధులకు సామాజిక అంశాలు, పేదలకు అందించాల్సిన సేవలపై ఎక్కువ అవగాహన ఉంటుందని ఆయన అన్నారు.ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ , సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇళ్ళు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, డ్వాక్రా మహిళలకు ఉచిత రుణాలు వంటి సంక్షేమ పథకాల అమలు గురించి అందరికీ అవగాహన కలిగించి అర్హులైన వారందరికీ అందే విదంగా పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రా, అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జడ్పీ సీఈవో సుధీర్, డి మంగిలాల్, ఆర్డీవో వాసు చంద్ర, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లు గడ్డం అనన్య, పట్లోళ్ల నీరజ, రజిత లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో శాంతి ర్యాలీ

**ఉప్పల్** ఇరాన్, ఇజ్రాయిల్ అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధం వద్దంటూ ఉప్పల్ లో మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా నాయకులు, విద్యార్థులు కలిసి శాంతి కావాలి అంటు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుద్ధ ప్రభావం ప్రపంచ దేశాలపై పడుతుంది. చిన్నాభిన్నం అయ్యే పరిస్థితి వస్తుంది. మన దేశంపై గ్యాస్ కొరతతో హోటల్స్ మూతపడుతున్నాయి. స్విగి, జొమోటో లు సేవలు మూతపడుతున్నాయి. వీటిపై ఆధారపడిన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక దేశ ఆధిపత్యం కోసం యుద్ధాలు చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రానున్న రోజుల్లో యుద్ధ ప్రభావం పెట్రోల్ డీజిల్ లపై పడనుంది. నిత్యావసర సరుకులపై కూడా పడనుంది. యుద్ధం ఇలాగే కొనసాగితే ప్రపంచ జనజీవనం స్తంభించిపోయే అవకాశం ఉంది. అందుకే యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో ముందుకు సాగితే అభివృద్ధి సాధ్యం అవుతుంది. యుద్ధం ఆపాలంటూ శాంతిని కోరుతూ ఉప్పల్ లో పార్టీలకు అతీతంగా నాయకులతో, ప్రజలతో, విద్యార్థులతో కలిసి శాంతి ర్యాలీ ని నిర్వహించామని అన్నారు.

# హిరోషిమా, నాగాసాకి అణుబాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?

1945 సంవత్సరం వస్తూ వస్తూనే జపాన్‌లో సామాన్యుల జీవితాలను నరకప్రాయం చేసింది. షాపుల్లో గుడ్లు, పాలు, టీ, కాఫీలు పూర్తిగా మాయమయ్యాయి. పాఠశాలల మైదానాల్లో, ఇంటి ఆవరణల్లో కూరగాయలు పెంచుకుని వాటినే తినేవారు. పెట్రోల్ సామాన్యులకు అందనంత ఖరీదైన వస్తువుగా మారిపోయింది. రోడ్లపై ఎక్కడా సొంత కార్లు పరుగులు తీస్తూ కనిపించేవి కావు. హిరోషిమా రహదారుల్లో ఎక్కడచూసినా సైకిళ్లలో, కాలినడకన వెళ్లే జనం, సైనికుల వాహనాలే కనిపించేవి. 1945 ఆగస్ట్ 6.. ఉదయం 7 గంటలకు దక్షిణం వైపు నుంచి వస్తున్న అమెరికా విమానాలను రాడార్లు పసిగట్టాయి. చెవులు చిల్లులు పడేలా హెచ్చరిక సైరన్ మోగింది. జపాన్ అంతటా రేడియో కార్యక్రమాలను నిలిపివేశారు. జపాన్‌లో అప్పటికే పెట్రోల్ నిల్వలు నిండుకున్నాయి. దాంతో ఆ విమానాలను అడ్డుకోడానికి జపాన్ తమ విమానాలను పంపించలేకపోయింది. 8 గంటలకు హెచ్చరిక సైరన్ ఆగింది. రేడియో కార్యక్రమాలు మళ్లీ మొదలయ్యాయి. 8 గంటల 9 నిమిషాలకు అమెరికా వైమానిక దళం కల్నల్ పాల్ టిబెట్స్ తన బీ–29 విమానం 'ఎనోలా గే' ఇంటర్ కమ్‌లో ఒక ప్రకటన చేశారు. 'మీ గాగుల్స్ తీసుకోండి, వాటిని మీ నుదుటిపై పెట్టుకోండి' అన్నాడు.

## కౌంట్ డౌన్ మొదలవగానే




'కౌంట్ డౌన్ మొదలవగానే, వాటిని మీ కళ్లకు పెట్టుకోండి. మీకు కింద భారీ వెలుగు కనిపించకుండా పోయేవరకూ వాటిని అలాగే ఉంచుకోండి'. విమానం పొట్టలో 3.5 మీటర్ల పొడవు, 4 టన్నుల బరువుతో బ్లూ–వైట్ రంగులతో ఉన్న 'లిటిల్ బాయ్' బాంబు ఉంది. దానిని టాప్ సీక్రెట్ మన్‌హాటన్ ప్రాజెక్ట్ కింద లాస్ అలామోస్, న్యూ మెక్సికోలో ఉన్న ప్రయోగశాలల్లో తయారు చేశారు. దాని తయారీని చాలా రహస్యంగా ఉంచారు. ఎంత రహస్యంగా అంటే, అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ మరణించాక, ఉపాధ్యక్షుడు హారీ ట్రూమెన్ కొత్త అధ్యక్షుడి బాధ్యతలు తీసుకునే వరకూ ఆయనకు కూడా దాని గురించి తెలీదు. 'ఎనోలా గే' కుడి రెక్క నుంచి పది మీటర్ల దూరంలో ఒక కిలోమీటర్ వెనుక 'గెట్ ఆర్టిస్ట్' అనే ఇంకో బీ–29 విమానం ఎగురుతోంది. అక్కడ మూడో బాంబర్ కూడా వెళ్తోంది. దానిని జార్జ్ మార్క్‌వర్డ్ నడుపుతున్నారు. ఆయనకు ఫొటోలు తీసే బాధ్యత మాత్రమే అప్పగించారు. సరిగ్గా 8 గంటల 13 నిమిషాలకు 'ఎనోలా గే, బాంబార్డియర్ మేజర్ టామ్స్ ఫ్రేబీకి హెడ్ ఫోన్లో 'ఇటీజ్ ఆల్ యువర్స్' అని కల్నల్ పాల్ టిబెట్స్ సందేశం వినిపించింది.. తర్వాత ఆయన ఇంటర్‌కామ్‌లో 'మీ గాగుల్స్ పెట్టుకోండి' అన్నాడు. ఫ్రేబీకి తన గాగుల్స్ నుంచి టార్గెట్ ఏఓఐ బ్రిడ్జ్ కనిపించగానే, 'ఐ హావ్ గాటిట్' అని అరిచాడు.

## హీరోషిమాపై పడిన లిటిల్ బాయ్




సరిగ్గా 8 గంటల 15 నిమిషాలకు 'ఎనోలా గే' నుంచి బయటకు వచ్చిన లిటిల్ బాయ్ హిరోషిమా మీద పడడం మొదలైంది.. 'ఎనోలా గే' నుంచి లిటిల్ బాయ్ కిందకు రావడానికి 43 సెకన్లు పట్టింది. గాలులు వేగంగా వీస్తుండడంతో అది తన లక్ష్యం ఏఓఐ బ్రిడ్జికి 250 మీటర్ల దూరంలో ఉన్న షీమా సర్జికల్ క్లినిక్ పైన పడింది. అది పేలినపుడు ఆ శక్తి 12,500 టన్నుల టీఎంటీతో సమానంగా ఉంది. ఆ ఉష్ణోగ్రత హఠాత్తుగా 10 లక్షల సెంటీగ్రేడ్‌కు చేరింది. 'ద గ్రేట్ ఆర్టిస్ట్'లో ఉన్న పైలెట్ మేజర్ చార్లెస్ స్వీనీ పైనుంచి చూసినపుడు విశాలంగా ఉన్న ఒక అగ్నిగోళం ఏర్పడడం కనిపించింది. ఒకే ఒక్క క్షణంలో నగరంలోని కాంక్రీట్ భవనాలు తప్ప భూమిపై వస్తువులన్నీ మాయమైపోయాయి. విస్ఫోటనం తీవ్రతతో గ్రౌండ్ జీరో నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్ని భవనాల కిటికీ అద్దాలూ ముక్కలైపోయాయి.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది.?




హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## బాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?




జపాన్ నౌకా దళం డ్రాఫ్ట్‌మెన్ సుతోమూ యామాగూచీ దృష్టి పైన ఎగిరే విమానంపై పడింది. విమానం నుంచి ఒక చిన్న నల్లటి వస్తువు కింద పడుతుండడం కనిపించింది. తర్వాత క్షణంలోనే అతడికి కళ్ల ముందు చూపు పోయేంత వెలుగు వచ్చింది. అతడి అవయవాలన్నీ పనిచేయడం మానేశాయి. దాంతో చేతులతో కళ్లు మూసుకున్న అతడు నేలపై బోర్లా పడిపోయాడు. కింద భూమి కంపించడంతో యామాగూచీ సుమారు అర మీటరు ఎత్తుకు ఎగిరిపడ్డాడు. తను తిరిగి కళ్లు తెరిచినప్పుడు చుట్టూ అంధకారం అలుముకుని ఉంది. హఠాత్తుగా అతడికి తన ఎడమ వైపున, ఎడమ చేతి దగ్గర భరించలేనంత వేడిగా అనిపించింది. వాంతి చేసుకోవాలనిపిస్తోంది. కళ్లు తిరుగుతున్నాయి. స్పృహ తప్పుతోంది. అప్పుడే అతడికి కొంత దూరంలో ఒక చెట్టు కనిపించింది. దాని ఆకులన్నీ పూర్తిగా రాలిపోయి ఉన్నాయి. ఆ చెట్టు వరకూ వెళ్లడానికి అతడు తన బలమంతా ఉపయోగించాడు. ఎలాగోలా అక్కడికి చేరుకుని దాని మొదలు దగ్గర కూచున్నాడు. అప్పటికే అతడి గొంతు పూర్తిగా ఎండిపోయింది. దాహంతో తపించి పోతున్నాడు.

## బతికి బయటపడినా





హిరోషిమా తూర్పు ప్రాంతంలో ఒక రైలు నగరం వైపు వస్తోంది. సైనికులు హఠాత్తుగా వెళ్తున్న ఆ రైలును ఆపేశారు. లోపల ఉన్న వాళ్లందర్నీ కిందకు దించేసి వెళ్లిపొమ్మన్నారు. డబ్బాలను ఇంజన్ నుంచి వేరు చేసి, అక్కడే ఆపేశారు. కానీ ఇంజన్ మాత్రం ముందుకెళ్లిపోయింది. కానీ అది ఎంతో దూరం వెళ్లలేకపోయింది. ఎందుకంటే కాలినడకన వెళ్లే వారితో ఆ రైల్వే లైన్ అంతా నిండిపోయి ఉంది.వారిలో కొంతమంది ముఖం నుంచి చర్మం ఊడిపోయింది. కొంతమంది చేతులు విరిగిపోయి శరీరానికి వేలాడుతున్నాయి. కొంతమంది చాలా నెమ్మదిగా నడుస్తున్నారు. వాళ్లందరి నోటి నుంచి ఒకే మాట వస్తోంది. 'నీళ్లు.. నీళ్లు కావాలి.'

## నేను చనిపోతానా.?




అణుబాంబు విస్ఫోటనంతో ఏర్పడిన మేఘాల వల్ల సుమారు 11 గంటలకు హీరోషిమాలో భారీ వర్షం కురవడం మొదలైంది. ఆ వర్షం నల్లగా పడుతోంది. దానిలో దుమ్ము, ధూళి, విస్ఫోటనంతో ఉత్పన్నమైన రేడియో ధార్మిక లక్షణాలు ఉన్నాయి. నిజానికి, ఆ వర్షం చిక్కగా ఉన్న నల్లటి రంగులా ఉంది. గ్రీజులా ఉన్న ఆ వర్షంతో గోడలపై, బట్టలపై మరకలు పడ్డాయి. అక్కడ ఆకులు లేని చెట్టు కింద కూచున్న యామాగూచీ మాత్రం రేడియో యాక్టివ్ వర్షంలో తడవకుండా ఉండగలిగాడు. కాస్త దూరంలోనే ఒక గుంత కనిపించిండంతో అక్కడికి పాక్కుంటూ వెళ్లాడు. అక్కడ ఒక మహిళ ఉంది. ఆమె బట్టలన్నీ కాలిపోయాయి. చర్మం కూడా కమిలి ఎర్రగా అయిపోయింది. ఆమె లేవాలని ప్రయత్నించింది. కానీ పడిపోయింది. లేవలేని స్థితిలో 'సాయం చేయండి, సాయం చేయండి' అంటోంది. యామాగూచీని చూడగానే గొంతు తెచ్చుకున్న ఆమె 'నేను చనిపోబోతున్నానా' అని అడిగింది. అప్పుడే అక్కడకు ఇద్దరు విద్యార్థులు వచ్చారు. వాళ్లకేం కాలేదు. వాళ్లు యామాగూచీతో 'మీరు బాగా కాలిపోయినట్టు కనిపిస్తున్నారు' అన్నారు. యామాగూచీ తన ముఖాన్ని మెల్లగా తడుముకున్నాడు. చర్మం ఊడి చేతికి వస్తున్నట్టు అనిపిస్తోంది. నల్లగా అయిపోయిన తన చేతులు అంతకంతకూ వాచిపోతున్నాయి. ఆ విద్యార్థులు యామాగూచీని తీసుకుని క్లినిక్ చేరారు. అక్కడ కాలిపోయిన శవాలు ఉన్నాయి. కొంతమంది చేతులు కాస్త కదులుతున్నాయి. కానీ ఎక్కువ మంది శరీరాలు ఎలాంటి చలనం లేకుండా ఉన్నాయి. అక్కడ ఒక కంపౌండర్ యామాగూచీ ముఖంపై తెల్లటి క్రీమ్ రాశాడు. చేతికి కట్టు కట్టాడు. అక్కడ రెండు బిస్కెట్లు, కొన్ని నీళ్లు ఇచ్చారు. బిస్కెట్ కొరకగానే అతడు వాంతి చేసుకున్నాడు.

## హిరోషిమా విధ్వంసం చూసిన మొదటి విలేఖరి



స్థానిక విలేకరి 37 ఏళ్ల సతోషీ నాకామురా ఆరోజు హీరోషిమాకు కాస్త దూరంలో ఉన్న తన స్నేహితుడి ఇంటికి వెళ్లడం వల్ల ప్రమాదం తప్పించుకున్నారు. హీరోషిమాపై అణుబాంబు పడినప్పుడు, ఆ ప్రభావంతో ఆయన నేలమీద పడ్డారు. తన ముఖానికి పగిలిన అద్దాలు గుచ్చుకున్నాయి. తర్వాత నాకామురా తన సైకిల్ తీసుకుని హీరోషిమా వైపు బయల్దేరారు. నాకామురా హీరోషిమా విధ్వంసాన్ని చూసిన తొలి విలేకరి అయ్యారు. ఆయన డోమీ వార్తా ఏజెన్సీకి ఒకాయామా ఆఫీసు నుంచి మొదటి వార్త డిక్టేట్ చేశారు. '8 గంటల 16 నిమిషాలకు శత్రువులు రెండు విమానాల్లో హీరోషిమాపై ఒక ప్రత్యేక బాంబు వేశారు. హీరోషిమా మొత్తం నాశనం అయిపోయింది. సుమారు లక్షా 70 వేల మంది చనిపోయారు' అని చెప్పారు. ఈ వార్త విన్న డోమీ బ్యూరో చీఫ్, నాకామురాతో అది నిజం కాదేమో అన్నారు. ఒక్క బాంబు వల్ల హీరోషిమాలో అంత మంది చనిపోతారా? నీ రిపోర్టులో మృతుల సంఖ్య మార్చాలని చెప్పారు. ఎందుకంటే సైన్యం దాన్ని అంగీకరించడానికి సిద్ధంగా లేదు. దాంతో కోపం వచ్చిన నాకమూరా టెలిఫోన్లోనే 'సైనికులు మూరు?లు' అని గట్టిగా అరిచాడు.

## మూడు రోజుల తర్వాత నాగసాకి మీద పడిన 'ఫ్యాట్ మ్యాన్'



1945 ఆగస్టు 9 మధ్యాహ్నం. జపాన్‌లోని మరో నగరం నాగసాకిలో బీ–29 బాంబర్లు రెండో ఆటం బాంబు జారవిడిచాయి. అది కిందకు చేరడానికి 43 సెకన్లు పట్టింది. బాంబు విస్ఫోటనంతో కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ ధ్వంసమైపోయింది. ఉష్ణ కిరణాలు మనుషుల శరీరంలోని ప్రతి నీటిబొట్టునూ ఆవిరి చేశాయి. క్షణంలోనే చాలా మంది చనిపోయారు, జంతువులు మాడిపోయాయి. పేలుడు తీవ్రతకు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇళ్ల అద్దాలు కూడా ముక్కలైపోయాయి. విస్ఫోటనంతో ఎగసిన వెలుగు కొన్ని సెకన్లే ఉన్నా, దానివల్ల ఏర్పడిన వేడి చర్మంపై థర్డ్ డిగ్రీ బర్న్స్ వచ్చేలా కాల్చేసింది. బాంబు పడిన ప్రాంతానికి 500 మీటర్ల దూరంలో షిరోయామా ప్రైమరీ స్కూల్లో కాంక్రీట్ స్తంభాలు తప్ప వేరే ఏం మిగల్లేదు. అక్కడే నిలబడ్డ చియోకో ఇగాషిరా భయంకరమైన పేలుడు శబ్దాన్ని విన్నాడు. అప్పుడు తన వీపు నుంచి కొంత భాగం ఎగిరిపోయినట్టు అతడికి అనిపించింది. ఇగాషిరా వెంటనే కూతురికి తన శరీరాన్ని అడ్డుపెట్టి కవర్ చేశాడు. ఆ సమయంలో ఆమె తలపై వెంట్రుకలన్నీ నిక్కబొడుచుకున్నాయి. కనుబొమల్లో ఒక్క వెంట్రుక కూడా మిగల్లేదు. ఇగాషిరా సాయం కోసం అరవాలని ప్రయత్నించాడు. కానీ తన నోటి నుంచి మాట రాలేదు.

## క్షణంలో నాగాసాకి నేలమట్టం



బాంబు పడిన కేంద్రానికి కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ వేడికి ఆవిరైపోయింది. అన్నీ కాలి బూడిదైపోయాయి. మైక్రో సెకను లోపలే నాగాసాకీ జైలులోని మూడు భవనాలు నేలమట్టం అయ్యాయి. జైల్లో ఉన్న ఒక్కరు కూడా బతకలేదు. రూట్ నంబర్ 206లో కరెంటుతో నడిచే ట్రామ్ నామరూపాలు లేకుండా పోయింది. నాగసాకీ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో డాక్టర్ తకాషీ నగాయి తన తరగతిలో ప్రాక్టీస్ చేయించడం కోసం కొన్ని ఎక్స్ రే ఫిల్ములు వెతుకుతున్నారు. అప్పుడే అతడికి చూపు పోగొట్టేంత వెలుగు కనిపించింది. ఆ పేలుడు తీవ్రతతో కిటికీ అద్దాలు పగిలి గది లోపలికొచ్చి పడ్డాయి. ఆ కిటికీల నుంచి గాలి వేగంగా లోపలికొచ్చింది. డాక్టర్ తకాషీ గాల్లో ఎగిరి పడ్డారు. ఆయన ముఖంపై కుడివైపు కోసుకుపోయింది. ముఖమంతా వేడిగా ఉన్న రక్తం కారుతోంది. అంతగా గాయపడ్డా తనకు ఎలాంటి నొప్పి లేకపోవడం ఆయనకు ఆశ్చర్యం కలిగించింది.

## ఒకటిన్నర కిలోమీటర్ దూరం వరకూ



ఆస్పత్రి బయట ఏ వస్తువూ గుర్తించేలా లేదు. అక్కడే ఉన్న సునియో తోమీతా కింద పడిన తన స్నేహితుడు కామోతోను తన భుజాలపై ఎత్తుకోడానికి ప్రయత్నించాడు. కానీ అతడి చేతులకు స్నేహితుడి మాంసం మాత్రమే వచ్చింది. కామోతో మళ్లీ కింద పడిపోయాడు. చనిపోతున్న వారికి, చనిపోయిన వారికి నోటి నుంచి రక్తం వచ్చింది. తోమీతా వాళ్ల మధ్యకు వెళ్లి నీళ్లు అందించాడు. వారికి ఏం కాదని చెప్పే ప్రయత్నం చేశాడు. కానీ కాసేపటికి అతడు, ప్రొఫెసర్ సికీ మాత్రమే ప్రాణాలతో మిగిలారు. ఆయన చుట్టూ సుమారు 20 శవాలు పడున్నాయి. ఎక్కడ చూసినా మంటలు చెలరేగుతున్నాయి. విస్ఫోటనం జరిగిన స్థలం నుంచి సుమారు ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉన్న ఒక టార్పెడో ఫ్యాక్టరీలో మిత్సుయీ తకీనో కూడా స్పృహతప్పి నేలపై పడిపోయింది. ఆమెకు స్పృహ వచ్చినపుడు చుట్టూ జనాల అరుపులు, కేకలు వినిపిస్తున్నాయి. ఆమె పైనంతా శిథిలాలు పడున్నాయి. ఆమె కష్టంగా తన కుడి చేతిని తప్పించగలిగింది, కానీ కింద నేలపై ఆమెకు తడిగా ఏదో తగిలింది. తడిమి చూసినపుడు, నేలపై తన రక్తమే ఉందని, తను రక్తపు మడుగులో ఉన్నానని ఆమెకు తెలిసింది.

**( క్రేక్ కోలీ పుస్తకం 'నాగాసాకీ', జేమ్స్ డెల్‌గా ర్డో పుస్తకం 'న్యూక్లియర్ డాన్', చికాసావు మోరాసామీ పుస్తకం 'ద వైట్ స్కై ఇన్ హిరోషిమా' ఆధారంగా )**



## అందుకే బాలీవుడ్‌ను
# వదిలేశా!

కెరీర్ గొప్ప దశలో ఉన్నప్పుడే బాలీవుడ్‌కు గుడ్‌బై చెప్పి హాలీవుడ్ వైపు అడుగులు వేసింది అగ్ర కథానాయిక ప్రియాంకచోప్రా. వరుస విజయాల్లో ఉన్నప్పుడు హిందీ చిత్రసీమను వదిలి వెళ్లడం సరైన నిర్ణయం కాదనే మాటలు వినిపించాయి. అయినా అవేవీ లెక్కచేయకుండా హాలీవుడ్‌లో అడుగుపెట్టి గ్లోబల్ స్టార్‌గా ఎదిగింది ప్రియాంకచోప్రా. బాలీవుడ్‌లో సూపర్‌ఫామ్‌లో ఉన్నప్పుడు హాలీవుడ్‌కు ఎందుకు వెళ్లాల్సి వచ్చిందనే విషయంపై తాజా ఇంటర్వ్యూలో ఈ భామ స్పందించింది. కంఫర్ట్‌జోన్ నుంచి బయటపడినప్పుడే నిజమైన సక్సెస్‌ను చూస్తామని, రిస్క్ అని తెలిసినా తాను ధైర్యంగా హాలీవుడ్‌లోకి వెళ్లానని చెప్పింది. 'నాకెందుకో హిందీ సినిమా పరిధి చాలా చిన్నగా అనిపించింది. అప్పటికే ఐశ్వర్యరాయ్‌లాంటి తారలకు హాలీవుడ్‌లో మంచి గుర్తింపు వుంది. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని హాలీవుడ్‌లో అదృష్టాన్ని పరీక్షించుకున్నా. నటిగా నా పరిధిని విస్తరించుకోవాలనే తపనతో పాటు సినిమాలపరంగా కొత్త ప్రపంచాన్ని వీక్షించాలనే పట్టుదలే హాలీవుడ్ వైపు ఆకర్షించింది. కష్టపడే తత్వం, నా శక్తిసామర్థ్యాలపై నమ్మకమే నన్ను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టింది' అని చెప్పింది ప్రియాంకచోప్రా. ఇటీవలే యాక్షన్ థ్రిల్లర్ 'ది బ్లఫ్' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది ప్రియాంక. ప్రస్తుతం ఈ భామ తెలుగులో మహేష్‌బాబు సరసన 'వారణాసి' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే.

## సీక్వెల్ రిలీజ్ ముందు
# సంచలనం..
### 500 స్క్రీన్లలో రీ-రిలీజ్‌కి సిద్ధమైన దురంధర్ చిత్రం



యాక్షన్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు చిత్రబృందం అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చింది. బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సాధించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ దురంధర్ మళ్లీ థియేటర్లలోకి రీ-ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాకు కొనసాగింపుగా వస్తున్న మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ దురంధర్ : ది రివెంజ్ విడుదలకు ముందు ప్రేక్షకులను మళ్లీ అదే యాక్షన్ మూడ్‌లోకి తీసుకెళ్లేందుకు మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నారు. జియో స్టూడియోస్, బీ62 స్టూడియోస్ సంయుక్తంగా రూపొందించిన ఈ సినిమా మొదటి భాగం విడుదలైనప్పుడు భారీ విజయాన్ని అందుకుంది. స్పై థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం యాక్షన్ సీక్వెన్స్‌లు, స్టైలిష్ ప్రెజెంటేషన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు సీక్వెల్ రిలీజ్‌కు ముందు మొదటి భాగాన్ని ప్రపంచవ్యాప్తంగా దాదాపు 500 స్క్రీన్లలో రీ-రిలీజ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇండియాలో సుమారు 250 స్క్రీన్లలో మార్చి 12 నుంచే సినిమా మళ్లీ ప్రదర్శితం అవుతోంది. అలాగే ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా మరో 250 థియేటర్లలో మార్చి 13 నుంచి 'దురంధర్' ప్రేక్షకుల ముందుకు రానుంది. ముఖ్యంగా నార్త్ అమెరికాలోనే దాదాపు 185 స్క్రీన్లలో ఈ సినిమా ప్రదర్శితమవుతుండటం విశేషం. ఇండియాలో సూపర్ హిట్ సినిమాలను రీ-రిలీజ్ చేయడం ఇటీవల సాధారణంగా మారిపోయింది. అయితే ఒక హిందీ సినిమాను ఓవర్సీస్ మార్కెట్‌లో ఇంత పెద్ద స్థాయిలో మళ్లీ రిలీజ్ చేయడం చాలా అరుదుగా జరుగుతుంది. నార్త్ అమెరికా మార్కెట్‌లోనే 185 స్క్రీన్లలో ప్రదర్శన ఉండటం ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా భావిస్తున్నారు. మొదటి భాగాన్ని పెద్ద తెరపై మళ్లీ చూసి, వెంటనే సీక్వెల్‌ను ఆస్వాదించే అవకాశం రావడం అభిమానులకు పండగలాంటిదిగా మారింది. దీంతో ఫ్యాన్స్ కూడా థియేటర్లకు పెద్ద సంఖ్యలో వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక సీక్వెల్ 'దురంధర్: ద రివేంజ్' విడుదలను కూడా మేకర్స్ భారీ స్థాయిలో ప్లాన్ చేశారు. గ్లోబల్ రిలీజ్‌కు ఒకరోజు ముందుగా, అంటే మార్చి 18న అమెరికా, కెనడాలో ప్రత్యేక ప్రీమియర్ షోలు నిర్వహించనున్నారు. ఈ ప్రీమియర్స్‌ను ప్రీమియం లార్జ్ ఫార్మాట్ (గ్రాఫీ) స్క్రీన్లు, డాల్బీ అట్మాస్ వంటి అత్యాధునిక సౌండ్ టెక్నాలజీలతో ప్రదర్శించనున్నారు. ఇప్పటికే పలు నగరాల్లో ఈ ప్రీమియర్ షోల టికెట్లు వేగంగా అమ్ముడవుతున్నాయని సమాచారం. ఈ భారీ యాక్షన్ డ్రామాను ప్రముఖ దర్శకుడు ఆదిత్య ధర్ తన ప్రత్యేక విజన్‌తో తెరకెక్కించారు. చిత్రాన్ని జ్యోతి దేశ్‌పాండే, లోకేష్ ధర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఉగాది, ఈద్ పండుగల సందర్భంగా మార్చి 19, 2026న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. హిందీతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది .

## అక్షయ్ కుమార్ 'భూత్ బంగ్లా'
# టీజర్ విడుదల




బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్, దర్శకుడు ప్రియదర్శన్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ హారర్-కామెడీ చిత్రం 'భూత్ బంగ్లా'. సుమారు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి.

అయితే తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'భూల్ భులైయా' వంటి క్లాసిక్ సినిమాను గుర్తు చేస్తూ, భయం మరియు నవ్వుల మేళవింపుతో ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మంగళపూర్ అనే గ్రామంలోని 'వధుసురుడు' అనే మిస్టరీ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని టీజర్ ద్వారా చిత్ర బృందం స్పష్టం చేసింది. ఈ చిత్రంలో అక్షయ్ కుమార్‌తో పాటు టబు, పరేష్ రావల్, రాజ్‌పాల్ యాదవ్, వామిఖ గబ్బి, మిథిలా పాల్కర్ వంటి భారీ తారాగణం నటిస్తుండగా, ప్రీతమ్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో కీలక సన్నివేశాల చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్‌గా విడుదల కాబోతుంది.

## ఆమిర్ ఖాన్ తనయుడితో
# సాయి పల్లవి రొమాన్స్..
## 'ఏక్ దిన్' ట్రైలర్ విడుదల




బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ మరియు సౌత్ సెన్సేషన్ సాయి పల్లవి జంటగా నటించిన క్రేజీ చిత్రం 'ఏక్ దిన్'. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం నేడు విడుదల చేసింది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. హీరోయిన్ కేవలం ఒకే ఒక రోజు హీరోతో ప్రేమలో గడపాలనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం ద్వారా సాయి పల్లవి హిందీ తెరకు పరిచయం కాబోతోంది. రామ్ సంపత్ సంగీతం, అరిజిత్ సింగ్ గాత్రం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం మే 1, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది.

# విజయ్ టీంకు బిగ్ షాక్..

### జననాయగన్ భారీ ఓటీటీ డీల్ రద్దు..!




కోలీవుడ్ స్టార్ యాక్టర్ దళపతి విజయ్ టైటిల్ రోల్ పోషిస్తోన్న మూవీ జన నాయగన్ . కార్తీ (ఖాకీ) ఫేం హెచ్ వినోథ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తెలుగులో ప్రజల నాయకుడు టైటిల్‌తో రిలీజ్ కానుంది. జన నాయగన్ ముందుగా నిర్ణయించిన ప్రకారం జనవరి 9నే ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్ బోర్డ్ సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో నిలిచిపోయింది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియో జననాయగన్ ఓటీటీ డీల్‌ను రద్దు చేసుకుందన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. 2026 పొంగళ్ కానుకగా ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం సెన్సార్ వివాదంతో వాయిదా పడ్డ విషయం తెలిసిందే. తాజా టాక్ ప్రకారం అమెజాన్ ప్రైం వీడియో జననాయగన్ పోస్ట్ థియాట్రికల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను రూ.120 కోట్లకు దక్కించుకోగా.. ఇప్పుడు మాత్రం ఆ డీల్‌ను రద్దు చేసుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో జననాయగన్ రిలీజ్‌పై క్లారిటీ లేకుండా పోయింది.సినిమాలో కొన్ని సన్నివేశాలు మతపరమైన బావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని.. ఆర్మీ దళాలను సమస్యాత్మక కోణంలో చూపించారని సీబీఎఫ్‌సీ సెన్సార్ సర్టిఫికెట్‌ను జారీ చేయలేదు. ప్రస్తుతం ఈ మూవీ రివైజింగ్ కమిటీ ముందు ఉంది. రాబోయే రోజుల్లో రివైజింగ్ కమిటీ సినిమా చూడనుందని తెలుస్తోంది. ఆ తర్వాత సెన్సార్‌పై క్లారిటీ వచ్చే అవకాశాలున్నట్టు ఇన్‌సైడ్ టాక్. నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి లైన్‌లో ఉండబోతున్న ఈ చిత్రానికి హెచ్ వినోథ్ దర్శకత్వం వహించాడు. పూజా హెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మమితా బైజు కీ రోల్ చేస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, ప్రకాష్ రాజ్, నరైన్, ప్రియమణి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీ నేపథ్యంలో చివరి సినిమాగా వస్తోంది జననాయగన్.

## తన తల్లి పాత ఆడియో క్లిప్‌ను బయటకు తీసి,
# వివాదం సృష్టిస్తున్న వారిపై రష్మిక ఫైర్



నటి రష్మిక మందన్న తన వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న అసత్య ప్రచారాల పట్ల అత్యంత కఠినమైన నిర్ణయం తీసుకున్నారు. నటుడు విజయ్ దేవరకొండతో వివాహం జరిగిన కొద్ది రోజులకే, ఎనిమిదేళ్ల క్రితం నాటి తన తల్లి ఆడియో క్లిప్‌ను కావాలనే బయటకు తీసి వివాదం సృష్టించడంపై ఆమె తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత ఎనిమిదేళ్లుగా తనపై జరుగుతున్న వ్యక్తిగత దాడులను మౌనంగా భరించానని, అయితే ఇప్పుడు తన కుటుంబాన్ని కూడా ఇందులోకి లాగడం అన్ని హద్దులను దాటడమేనని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరి అనుమతి లేకుండా ప్రైవేట్ సంభాషణలను రికార్డ్ చేయడం, అందులోని కొంత భాగాన్ని మాత్రమే వాడుకుని తప్పుడు అర్థాలు వచ్చేలా ప్రచారం చేయడం తన ప్రైవసీకి భంగం కలిగించడమేనని రష్మిక స్పష్టం చేశారు. వ్యూస్ కోసం ఒకరి గౌరవాన్ని తాకట్టు పెట్టే ధోరణిని ఇకపై సహించేది లేదని హెచ్చరించారు. తప్పుడు వార్తలు, ఆ ఆడియో క్లిప్‌ను ప్రచారం చేస్తున్న వారికి ఆమె 24 గంటల సమయాన్ని నిర్దేశించారు. ఈ గడువులోగా వాటిని తొలగించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని సంబంధిత వ్యక్తులకు, మీడియా సంస్థలకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. రష్మిక తీసుకున్న ఈ నిర్ణయం పట్ల సోషల్ మీడియాలో భారీ మద్దతు లభిస్తోంది. సినీ తారల వ్యక్తిగత జీవితాలను సాకుగా చూపి వేధింపులకు గురిచేసే ధోరణికి అడ్డుకట్ట వేయాలని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా కొత్త జీవితాన్ని ప్రారంభించిన శుభ సమయంలో ఇలాంటి వివాదాలు సృష్టించడం అమానుషమని పలువురు సినీ ప్రముఖులు కూడా ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. 2016లో కన్నడ సినిమా 'కిరిక్ పార్టీ' సినిమా సమయంలో రష్మిక, కన్నడ నటుడు రక్షిత్ శెట్టి ప్రేమలో పడ్డారు. 2017లో వీరు నిశ్చితార్థం చేసుకున్నారు. అయితే 2018లో వారు విడిపోయారు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఆడియోలో.. ఆ సమయంలో రష్మిక ఎదుర్కొన్న వేధింపుల గురించి ఆమె తల్లి మాట్లాడుతున్నట్లు తెలుస్తోంది. దాదాపు ఎనిమిదేళ్ల క్రితం నాటి ఈ సంభాషణను, ఇప్పుడు తన పెళ్లి జరిగిన శుభసమయంలో కావాలనే బయటపెట్టడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154